జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 30, మే 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



## టీడీపీ కీలక నేతలతో చంద్రబాబు సమీక్ష

- రెండురోజులు కౌంటింగ్ ఏజెంట్లకు శిక్షణ
- ఏర్పాట్లు చేయాలని నాయకులకు ఆదేశం
- 175 సీట్లకు 120 మంది పరిశీలకులపై అభ్యంతరం
- ఓటమికి వైసీపీ నేతలు కారణాలు వెతుకుతున్నారని వ్యాఖ్య

హైదరాబాద్, మహానాడు: విదేశీ పర్యటన నుంచి తిరిగివచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబు బుధవారం పార్టీ కీలక నేతలతో టెలీకాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. ఈ నెల 31న శుక్రవారం పార్టీ చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లతో సమావేశం, జూన్ 1న జోనల్ స్థాయిలో కౌంటింగ్

మిగతా.. 2లో

## వైసీపీ బెట్టింగులకు పొన్నవోలు

# 'ఏడుపు' దెబ్బ!

- పొన్నవోలు ఏడుపుతో బెడిసికొట్టిన వైసీపీ బెట్టింగులు
- జగన్‌కు సొంత వాళ్లే అన్యాయం చేస్తున్నారంటూ వెక్కి వెక్కి ఏడ్చిన పొన్నవోలు సుధాకర్‌రెడ్డి
- ఎవరిని నమ్మాలో అర్ధం కావడం లేదంటూ కన్నీరు
- ఆ ఏడుపుతో బెట్టింగులకు భయపడుతున్న వైసీపీ నేతలు
- ఇప్పటికే బెట్టింగులు కాయవద్దంటూ కొమ్మినేని పిలుపు టౌన్లలో డౌనయిపోయిన వైసీపీ బెట్టింగులు
- ఏపీయేతర ప్రాంతాల్లో మాత్రం రెడ్ల బెట్టింగులు
- గతంలో కమ్మవారిని నిండా ముంచిన లగడపాటి సర్వే
- లగడపాటి సర్వే నమ్మి వందల కోట్లు నష్టపోయిన కమ్మవర్గం
- ఈసారి అదే దారిలో నష్టపోనున్న ఏపీయేతర రెడ్లు?

(మార్తి సుబ్రహ్మణ్యం)



వైనాట్ 175?.. వైనాట్ కుప్పం.. సింహం సింగిల్గా వస్తుంది.. నినాదాలతో మొన్నటివరకూ అదరగొట్టిన వైసీపీ నేతలు, ఇప్పుడు తమ పార్టీ ఖాయంగా గెలుస్తుందని అంతే ధీమాతో బెట్టింగులు కట్టేందుకు భయపడుతున్నారు. దీనికి కారణం.. అడిషనల్ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్రెడ్డి ఏడుపు.. ఎవరూ బెట్టింగులు కాయవద్దని, వైసీపీ అధికార చానెల్లో తీరికూర్చుని జాతినుద్దేశించి ప్రసంగించే, కొమ్మినేని శ్రీనివాసరావు పిలుపు! జగనన్నకు అత్యంత సన్నిహితులైన ఈ ఇద్దరికే, సొంత పార్టీ గెలుపుపై అసలు నమ్మకం లేనప్పుడు.. ఇక మనం బెట్టింగులు కట్టి చేతిచమురు వదిలించుకోవడం ఎందుకన్న ముందుచూపుతో, వైసీపీయులు బెట్టింగులకు భయపడిపోతున్న పరిస్థితి.

అసెంబ్లీ ఎన్నికల్లో సహజంగా వైసీపీ మపక్షాన బెట్టింగులు ఎక్కువగా జరుగుతుంటాయి. విభజన తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లో కూడా, వైసీపీ తరపున వందల కోట్లలోనే పందాలు జరిగాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా టీడీపీ కంటే వైసీపీ పక్షానే బెట్టింగులు ఎక్కువ జరిగాయి. ఏపీ మూలాలున్న హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, సింగపూర్, అమెరికాలో నివసించే రెడ్లు బెట్టింగుల్లో పోటీపడ్డారు.

అయితే ఈసారి పరిస్థితి అందుకు భిన్నంగా కనిపిస్తోంది. గ్రామీణ-పట్టణ - నగరాల్లో బెట్టింగులు ఒక్కోరకంగా ఉంటాయి. గ్రామాల్లో ఎకరాలపై పందేలు జరుగుతుంటాయి. గోదావరి జిల్లాల్లో అయితే రొయ్య-చేపల చెరువులతో బెట్టింగులు కాస్తుంటారు. నగరాల్లో ప్లాట్లు-ఫ్లాట్లు, బిల్డింగులతో బెట్టింగులు కట్టే సంప్రదాయం ఎప్పటినుంచో కొనసాగుతోంది. వ్యాపార వర్గాలు - పెద్ద రైతుల నుంచి, ఒకస్థాయి ధనవంతుల వరకూ ఈ తరహా బెట్టింగులు కాస్తుంటారు. ఇక మధ్య-ఎగువ తరగతి వర్గాలు.. మందుపార్టీలు, తిరుపతి దర్శనాల ఖర్చు బెట్టింగులతో తమ ముచ్చట తీర్చుకుంటారు.

ఇప్పటివరకూ స్థానికంగా టీడీపీ నేతలతో, పోటాపోటీగా బెట్టింగులు కాసిన వైసీపీ నేతలు.. ఇప్పుడు మాకు బెట్టింగులు వద్దని పారిపోతున్న వైచిత్రి. గుంటూరు జిల్లాలో వైసీపీ కార్యకర్తలు తమ పార్టీ గెలుస్తుందని లక్ష రూపాయల పందెం కడితే.. తాము 5 లక్షలు ఇస్తామని టీడీపీ కార్యకర్తలు ముందుకొస్తున్నారు. అయితే మాకొద్దీ బెట్టింగులంటూ, వైసీపీ నేతలు పారిపోతున్న వైచిత్రి. అంటే లక్షకు ఐదులక్షలు ఇస్తామని టీడీపీ ఆఫర్ ఇస్తున్నా పారిపోతున్న పరిస్థితి అన్నమాట.

దీనికి కారణం ఇటీవల జగన్ వీరాభిమాని అయిన, అడిషనల్ అడ్వొకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ ఏడుస్తూ మాట్లాడిన వీడియో ఒకటి వైరల్ కావడమే. ఇటీవల లండన్ వెళ్లిన ఆయన, అక్కడి జగన్

మిగతా.. 2లో

### అప్పుడు కమ్మ.. ఇప్పుడు రెడ్లకు నష్టం!

అయితే ఇతర రాష్ట్రాల్లో నివసించే వారి పరిస్థితి భిన్నంగా ఉందట. హైదరాబాద్-బెంగళూరు-చెన్నై-విదేశాల్లో ఉండే రెడ్లు మాత్రం, కులాభిమానంతో వైసీపీ పక్షాన భారీ స్థాయిలో పందాలు కాస్తున్నట్లు చెబుతున్నారు. ఏపీలో ఉండేవారు పందాలకు భయపడి పారిపోతుంటే, బయట రాష్ట్రాల్లో ఉన్న వారు మాత్రం బెట్టింగులు కాస్తుండటం ఆశ్చర్యం. వీరిలో రెడ్లే ఎక్కువగా ఉండటం మరో విశేషం.

గత అసెంబ్లీ ఎన్నికల ముందు, మాజీ ఎంపి లగడపాటి రాజగోపాల్ ఒక మీడియా ప్రోత్సాహంతో తెగ హడావిడి చేశారు. మళ్లీ టీడీపీనే అధికారంలోకి వస్తుందని లగడపాటి స్పష్టం చేశారు. ఆ మేరకు సర్వే విడుదల చేశారు. అంతకుముందు ఆయన సర్వేలు నిజం కావడంతో, పందెంరాయుళ్లు ఆయనపై నమ్మకంతో వందల కోట్ల పందాలు కాసి, నష్టపోయారు. ఆ నష్టపోయిన వారిలో కమ్మ వర్గానికి చెందిన వారే అధికం. ఏపీతో పాటు..హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, కోయంబత్తూరు నుంచి విదేశాల్లో నివసించే కమ్మ ధనికులంతా టీడీపీ వైపు బెట్టింగు కాసి, నెత్తిన చెంగేసుకోవాల్సి వచ్చింది.

ఇప్పుడు మళ్లీ సరిగ్గా అలాంటి

మిగతా.. 2లో

## 3, 4, 5 తేదీల్లో మద్యం అమ్మకాలపై నిషేధం: డీజీపీ



అమరావతి: కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని డీజీపీ హరీశ్‌గుప్తా వెల్లడించారు. జూన్ 3, 4, 5 తేదీల్లో మద్యం అమ్మకాలను నిషేధించాలని అన్ని జిల్లాల అధికారులను ఆదేశించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని హెూటల్స్, లాడ్జీలలో తనిఖీలు నిర్వహించి అనుమాని తులను అదుపులోకి తీసుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే వార్తలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



విదేశీ పర్యటనను పూర్తి చేసుకుని వచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడిని మర్యాదపూర్వకంగా వారి స్వగృహంలో కలిసిన రఘురామకృష్ణంరాజు



బీర్ల కొరత పేరుతో మరో దోపిడీకి తెరతీశారు

3లో



ముమ్మరంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లు

4లో



వాలంటీర్ ఇంట్లో నాటుబాంబులు

4లో



## కౌంటింగ్ కేంద్రాల దగ్గర 144 సెక్షన్

- ఖచ్చితమైన ఫలితాలను వేగవంతంగా ప్రకటించాలి
- ఫలితాల వెల్లడిలో ఏ మాత్రం జాప్యం చేయొద్దు
- ముందస్తు ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలి
- విద్యుత్ సరఫరాలో జాగ్రత్తలు తీసుకోవాలి
- పాస్ లేకుండా ఎవరినీ అనుమంతించొద్దు
- లెక్కింపు పూర్తయ్యాక సీల్ వేసి భద్రపరచాలి
- అధికారులకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశం

అమరావతి, దేశంలో సార్వత్రిక ఎన్నికలు ముగింపు దశకు చేరడంతో వచ్చే నెల 4వ తేదీన జరుగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిం చేందుకు ఈసీ ఏర్పాట్లు చేస్తోంది. బుధవారం న్యూఢిల్లీ నిర్వచన్ సదన్ నుంచి కౌంటింగ్ ఏర్పాట్లను చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్‌కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పర్యవేక్షించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ ఖచ్చితమైన ఫలితాలను వేగంగా ప్రకటించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల ఫలితాల ప్రకటన విషయంలో ఏ మాత్రం జాప్యం చేయొద్దని సూచించారు.

మిగతా.. 2లో

## తుదిదశకు తెలంగాణ గీతం రూపకల్పన



హైదరాబాద్, మహానాడు: తెలంగాణ గీతం రూపకల్పనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవా రం కవి అందెశ్రీ, సంగీత దర్శకుడు కీరవాణి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో సమీక్షించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం, రఘు, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రాంచంద్రు నాయక్, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే సంపత్, ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ హాజరయ్యారు.

## 1200 మంది ఫోన్ల ట్యాపింగ్

- ప్రభాకర్‌రావు సాయంతో వ్యవహారం
- కాంగ్రెస్ రాగానే ధ్వంసం చేయమన్నాడు
- వాంగ్మూలంలో ప్రణీత్‌రావు కీలక విషయాలు



హైదరాబాద్, మహానాడు: ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రణీతరావు వాంగ్మూలంలో సంచలన విషయాలు వెల్లడిరచారు. 1200 మంది ఫోన్లను టాప్ చేసినట్లు పేర్కొన్నారు. న్యాయమూర్తులు, రాజకీయ నేతలు, ప్రతిపక్ష నేతలు, వారి కుటుంబ సభ్యులు, మీడియా పెద్దలు, జర్నలిస్టుల ఫోన్లు ట్యాప్ చేసినట్లు తెలిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, వ్యాపారవేత్తలు ప్రతిపక్షాలకు ఆర్థిక సహాయం చేస్తున్న వారి ఫోన్లు ట్యాప్ చేసినట్లు చెప్పిన ఆయన 8 ఫోన్ల ద్వారా ఎప్పటికప్పుడు సిబ్బందితో టచ్ లో ఉన్నట్లు వివరించారు. అధికారికంగా మూడు ఫోన్లు కేటాయించిగా అనధికా రికంగా ఐదు ఫోన్లతో ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసినట్లు చెప్పారు. ఆయన వాంగ్మూలంలో ప్రతిపక్షాలకు ఆర్థిక సహాయం చేసే వారి డబ్బులు ఎప్పటికప్పుడు పట్టుకున్నాం. పట్టుకున్న డబ్బు మొత్తాన్ని కూడా ఎవరికి అనుమానం రాకుండా హవాలా నగదు అంటూ రికార్డుల్లో చూపించాం. ఫోన్ ట్యాపింగ్ కోసం కన్వర్జెన్సీ ఇన్నోవేషన్ ల్యాబ్ సహాయం తీసుకున్నాం. ఈ ల్యాబ్‌కు సంబంధించిన శ్రీనివాస్, అనంత్ సాయంతో ట్యాపింగ్‌ను విస్తృతంగా చేశాం. ప్రభాకర్‌రావు సహాయంతో 17 సిస్టమ్స్ ద్వారా ట్యాపింగ్‌కు పాల్పడ్డాం. రెండు లాగర్ రూమ్‌లో 56 మంది సిబ్బందిని ఏర్పాటు చేసి ట్యాపింగ్ వ్యవహారం నడిపాం. ఎన్నికలు ముగిసిన మరుసటి రోజు నుంచి ట్యాపింగ్‌ను ఆపివేశాం.

మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
2
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 30, మే 2024

# కౌంటింగ్ కేంద్రాల దగ్గర 144 సెక్షన్

(మొదటిపేజీ తరువాయి..)

### స్ట్రాంగ్‌రూమ్‌ల దగ్గర భద్రత కట్టుదిట్టం

జూన్ 4న ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఓట్ల లెక్కింపు ప్రశాంతంగా జరిగేందుకు స్ట్రాంగ్‌రూమ్‌ల దగ్గర మూడంచెలతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్‌కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్‌లో తెలిపారు. ఏపీలో కొన్నిచోట్ల ఎన్నికలకు సంబంధించిన హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్న నేపథ్యంలో రాష్ట్రానికి 20 కంపెనీల కేంద్ర సాయుధ పోలీసు బలగాలు కేటాయించామని, పికెటింగ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సున్నిత మైన కేంద్రాలను గుర్తించడంతో పాటు, సమస్యలు సృష్టిస్తున్నట్లు అనుమానిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుంటున్నట్టు చెప్పారు. ఎన్నికల ఫలితాల రోజు 'డ్రై డే'గా అమలు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా మద్యం అందుబాటులో ఉండదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాలను అమర్చామని, అభ్యర్థులు, వారి తరపున ప్రతిని ధులు రోజుకు రెండు సార్లు స్ట్రాంగ్‌రూమ్‌లను పరిశీలించుకునేందుకు డెక్‌మెన్ హాలులో కంట్రోల్ రూంను కూడా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రాష్ట్రంలో సున్నిత మైన ప్రాంతాలను గుర్తించి, ఘర్షణలకు పాల్పడే అనుమానితులను గుర్తించి వారిపై అవసరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. పల్నాడు జిల్లాలో పరిస్థితులు అదుపులోనే ఉన్నాయని చెప్పారు.

### పరికరాలను సిద్ధం చేసుకోవాలి

ఓట్ల లెక్కింపు రోజు ఈవీఎంలను భద్రపర్చిన స్ట్రాంగ్‌రూమ్‌ల దగ్గర క్రౌడ్ మేనేజ్‌మెంట్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నిర్ణీత పాస్ లేకుండా ఎవరినీ అనుమతించవద్దని సూచించారు. కౌంటింగ్ కేంద్రాల్లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పవర్ బ్యాక్‌అప్, ఫైర్ సేఫ్టీ పరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలని, అత్యవసర ఆరోగ్య సేవలు అంద జేసేందుకు అంబులెన్సులను కూడా సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈవీఎంలలో పోల్ అయిన ఓట్ల లెక్కింపునకు సంబంధించి ఎన్నికల అధికారులు, సిబ్బందికి ముందస్తుగానే శిక్షణ నివ్వాలని, సుశిక్షితులైన ఎన్నికల సిబ్బందితో పాటు కంప్యూటర్లు, ప్రింటర్లు, స్కానర్ వంటి ఐటీ పరికరాలను ముందస్తుగా ఓట్ల లెక్కింపు కేంద్రాలలో సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు.

### ఈవీఎంలను భద్రపరచాలి

కౌంటింగ్ రోజు లెక్కించే ఈవీఎంలను ఎడాపెడా పడేయ కుండా ఒక క్రమపద్ధ తిలో తీసుకురావడం, ఓట్ల లెక్కింపు పూర్తి అయిన తర్వాత "లెక్కింపు పూర్తి అయి నట్లుగా" ఆయా ఈవీఎంలపై మార్కు చేస్తూ వెంటనే వాటిని సీల్ చేసి సురక్షితంగా భద్రపర్చాలని సూచించారు. అనవసరంగా ఈవీఎంలను అటూ ఇటూ తరలించొ ద్దని, ఎలక్ట్రానిక్ ట్రాన్స్‌ఫర్ పోస్టల్ బ్యాలెట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను చక్కగా నిర్వహించాలని, వాటి లెక్కింపునకు సంబంధించి ప్రత్యేకంగా టేబుళ్లను, స్కానర్ల ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎన్నికల ఫలితాలను ప్రకటించే విషయంలో ఏ మాత్రం ఆలస్యం చేయవద్దని, డిస్‌ప్లే బోర్డుల ద్వారా ఎప్పటికప్పుడు ఖచ్చితమైన ఎన్నికల ఫలితాలను ప్రకటించాలని సూచించారు.

# 1200 మంది ఫోన్ల ట్యాపింగ్

(మొదటిపేజీ తరువాయి..)

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ట్యాపింగ్ మొత్తాన్ని ఆపివేయాలని ప్రభాకర్‌రావు చెప్పాడు. ఆయన రాజీనామా చేసి వెళ్లిపోతూ ట్యాపింగ్ సంబంధించిన సమాచారం ధ్వంసం చేయాలని ఆదేశించాడు. ఆయన ఆదేశాలతో 50 కొత్త హార్డ్ డిస్క్‌లను తీసుకువచ్చాం. పాత వాటిలో కొత్త హార్డ్ డిస్కులు ఫిక్స్ చేశాం. 17 హార్డ్ డిస్క్‌లలో అత్యంత కీలకమైన సమాచారం ఉంది. వాటిని కట్టర్‌తో కట్ చేసి ధ్వంసం చేశాం. పెద్ద ఎత్తున ఉన్న సీడీఆర్‌తో ఐడీపీఆర్ డేటా మొత్తాన్ని కూడా కాల్చివేశాం. పెన్ డ్రైవ్‌లు, హార్డ్ డిస్కులు, ల్యాప్ టాప్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులలో ఉన్న డేటా మొత్తాన్ని ఫార్మాట్ చేశాం. ధ్వంసం చేసిన హార్డ్ డిస్కులను నాగోల్ మూసారంబాగ్ మూసిలో పడవే శాం. సెల్‌ఫోన్లు, పెన్ డ్రైవ్‌లను కూడా బేగంపేట నాలాలో వేసినట్లు తెలిపారు.

# టీడీపీ కీలక నేతలతో చంద్రబాబు సమీక్ష

(మొదటిపేజీ తరువాయి..)

ఏజెంట్లకు టీడీపీ శిక్షణకు సంబంధించ్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కౌంటింగ్ రోజు పూర్తి బందోబస్తు ఏర్పాటు చేయాలని ఈసీ, డీజీపీకి లేఖ రాయాలని టీడీపీ నిర్ణయిం చారు. 175 నియోజకవర్గాలకు 120 మంది పరిశీలకులను నియమించడం పట్ల టీడీపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. గురువారం సాయంత్రం అమరావతి రానున్నట్లు తెలిపిన ఆయన పోస్టల్ బ్యాలెట్ విషయంలో కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఓటమికి వైసీపీ నేతలు కారణాలు వెతుకుతున్నారని, ఈసీ, పోలీసుల అందుకే విమర్శలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు.

# అప్పుడు కమ్మ.. ఇప్పుడు రెడ్లకు నష్టం!

(మొదటిపేజీ తరువాయి..)

పరిస్థితే కనిపిస్తోంది. కాకపోతే ఈసారి కమ్మ బదులు.. రెడ్లు మునిగిపోయేందుకు, సిద్ధమవుతున్నట్లు చెబుతున్నారు. అయితే ఈసారి గతానికి భిన్నంగా.. ఏపీలో నివసించే రెడ్లు మాత్రం, వైసీపీ ఓటమి గ్రహించి పందేలకు దూరంగా ఉండగా, ఏపీయేతర ప్రాంతాల్లో నివసించే రెడ్లు మాత్రం.. భారీ బెట్టింగులు కాసి, చేతులు కాల్చుకునేందుకు సిద్ధమవుతున్నట్లు, పందెంరాయుళ్లలో భారీ స్థాయిలో చర్చ జరుగుతోంది. సట్టాబజార్ అనే బెట్టింగ్ సైట్లో వైసీపీ తరఫున, ఈ తరహా పందాలు కాస్తున్న వారిలో రెడ్లే ఎక్కువగా ఉన్నట్లు చెబుతున్నారు. దానికి కారణం తాజాగా వైసీపీ సోషల్మీడియా సైన్యం.. జగనన్న ప్రమాణస్వీకారం 9న విశాఖలో ఫిక్సవడంతో, అందరూ విశాఖకు టికెట్లు బుక్ చేసుకుంటున్నారట. దానితో విశాఖలో అన్ని హోటళ్లూ బుక్కయిపోయాయట. రైళ్లు, విమానాలు, బస్సులూ ఫుల్లయిపోయాయంటూ కొత్త ప్రచారానికి తెరలేపటం కూడా, ఈ బెట్టింగులకు ఒక కారణమట.

గతంలో లగడపాటి కూడా సొంత సామాజికవర్గ చానెళ్లలో ఇలాగే ఊదరగొట్టి, కమ్మ వర్గాన్ని నిండాముంచిన వైనాన్ని రాజకీయ విశ్లేషకులు ఉదహరిస్తున్నారు. అంటే ఆ లెక్కన ఇప్పుడు, కమ్మ వర్గ స్థానాన్ని రెడ్లు భర్తీ చేస్తున్నారన్నమాట.

# వైసీపీ బెట్టింగులకు పొన్నవోలు 'ఏడుపు' దెబ్బ!

(మొదటిపేజీ తరువాయి..)

అభిమానులు-రెడ్ల యువకిశోరాలతో భేటీ అయ్యారట. ఆ సందర్భంగా పొన్నవోలు మాట్లాడుతూ.. "సో.. ఒక్క జగనన్న కోసం కాదు. జనం కోసం. మీ కోసం. ఒక మంచి పనిచేస్తున్నాడయ్యా. ఆయనెంత కష్టపడుతున్నాడో నాకు తెలుసు. ఆయన ఎంత ప్రమాదంలో ఉన్నాడో కూడా నాకు తెలుసు. అదొక్కటి మీరు గుర్తు పెట్టుకోండి, ఎవరు మనోడో తెలియదు. ఎవరు పరాయోడో తెలియదు. ఇప్పటికే ఆయనను లెక్కచేయడం లేదు. ఏమైతే అది అవుద్ది. కానీ మనం జగనన్నను కాపాడుకోవాలి. ఆయన మనలను పలకరించాడా లేదా అన్నది కాదు. వీలుపడని పరిస్థితిలో ఉన్నాడాయన. దయచేసి అర్థం చేసుకోండి. నాకు మీ ప్రతి ఒక్కరి ఫీలింగ్ తెలుసు. రండి మీరంతా ఒక్కరోజు రండి. అందరం కలసి పార్టీ చేసుకుందాం. నేను కలిపిస్తా" అని అక్కడి వారికి హామీ ఇచ్చారు. అంటే జగనన్న ఎవరికీ అపాయింట్మెంట్లు ఇవ్వరని, ఎవరినీ కలవరన్న విషయాన్ని పొన్నవోలు ఏడుపు ధృవీకరించినట్లేనని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

అసలు పొన్నవోలు ప్రసంగమే, ఏడుపుతో ప్రారంభమైంది. ఆయన గుక్కపెట్టి భోరున ఏడవకపోయినా, వైసీపీకి ప్రమాద ఘంటికలు మోగుతున్నాయని పొన్నవోలు ఏడుపు చెప్పకనే చెబుతోంది మరి! జగనన్న కష్టపడుతున్నాడు. ఎవరు మనోడో ఎవరు పరాయోడో తెలియదంటూ కన్నీటిపర్యంతమయితే, పక్కన ఉన్న మరో రెడ్డి గారు ఆయన టిస్యూ పేపర్ ఇస్తే, కళ్లు తుడుచుకున్న దృశ్యం ఆ వీడియోలో స్పష్టంగా కనిపించింది. అంటే జగనన్నను మనమే కాపాడుకోవాలన్న పొన్నవోలు మాటలు బట్టి, ఇక పార్టీని ఎవరూ కాపాడలేర న్నది స్పష్టమయింది. దానితో వైసీపీ పరిస్థితిని ఊహించిన ఆ పార్టీ నేతలు, బెట్టింగులు కట్టడం మానేశారని ఆ పార్టీ వర్గాలే చెబుతున్నాయి.

ఇక నిన్నటి వరకూ జగనన్న సర్కారులో నామినేటెడ్ చైర్మన్ పదవి అనుభవించి, మళ్లీ వైసీపీ అధికార మీడియాలోకి వెళ్లిన కొమ్మినేని శ్రీనివాసరావు తన చర్చా వేదికలో.. ఎవరూ బెట్టింగులు కట్టవద్దని, వైసీపీ శ్రేణులకు పిలుపునివ్వటం కూడా వైసీపీ నేతలను అప్రమత్తం చేసింది. సహజంగా గెలిచే పార్టీలో అంత నిరుత్సాహం కనిపించదు. దానికితోడు, స్థానిక వైసీపీ అభ్యర్థులు కూడా, తమ నేతలకు బెట్టింగులు కాయవద్దని హెచ్చరిస్తున్నారట. అంటే దీన్నిబట్టి.. వారి గెలుపుపై వారికే నమ్మకం లేదనేది స్పష్టమవుతూనే ఉందన్నది, రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్య.

ప్రధానంగా పొన్నవోలు ఏడుపే వైసీపీ బెట్టింగులు బెడిసికొట్టేలా చేసిందని, వైసీపీ వర్గాలే మండిపడుతున్నాయి. పొన్నవోలు ఏడుపు మాటలు విన్న ఎవరికైనా.. వైసీపీ మళ్లీ అధికారంలోకి రాదని అర్థమవుతుంది కాబట్టి, ధైర్యం చేసి ఎవరు పందాలు కాస్తారని ప్రశ్నిస్తున్నారు. జగనన్నే ప్రమాదంలో ఉన్నారని అంతలావు పొన్నవోలు చెప్పిన తర్వాత కూడా, పార్టీ తరఫున ఏ ధైర్యంతో పందాలు కట్టి డబ్బులెందుకు పోగొట్టుకుంటారని, స్వయంగా వైసీపీ నేతలే ఎదరు ప్రశ్నిస్తున్నారు. కార్యకర్తలంతా చూసే పార్టీ చానెల్లో.. కొమ్మినేని అంతటి రాజకీయ విశ్లేషకుడే బెట్టింగులు కట్టవద్దని చెప్పారంటే.. పార్టీ అధికారంలోకి రాదన్న ఆయన ఆందోళన, కార్యకర్తలకు స్పష్టంగా కనిపిస్తూనే ఉందని వైసీపీ సీనియర్లు విశ్లేషిస్తున్నారు. "ఇంకొద్దిరోజుల్లో కౌంటింగ్ ఉంది. దానికి కార్యకర్తలు సిద్ధమవుతున్నారు. మేం వారిలో ఆత్మస్థైర్యం నింపేందుకు జగనన్నకు 157 సీట్లు వస్తాయని ధైర్యం చెబుతున్నాం.

కానీ అటు పొన్నవోలు ఏడుపు వీడియో, బెట్టింగులు కట్టవద్దన్న కొమ్మినేని పిలుపుతో మా క్యాడర్ ధైర్యం పూర్తిగా జారిపోయింది. ఇవన్నీ మా పార్టీ గెలవదన్న సంకేతాలే కదా? అసలు ఇలాంటి సమయంలో అలాంటి పిరికిమాటలు మాట్లాడితే, రేపు కార్యకర్తలు ఏ ధైర్యంతో కౌంటింగ్కు వస్తారు" అని ఓ సీనియర్ మంత్రి వ్యాఖ్యానించారు.

# ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకుని పిన్నెల్లి పైశాచికత్వం

- పేట్రేగిన వారికి త్వరలోనే బుద్ధి చెబుతాం
- మాచర్ల ప్రజల చేతిలోనే బడితపూజ ఖాయం
- ఆయనను మాచర్ల నుంచి బహిష్కరించాలి
- జగన్ రెడ్డి అండ చూసుకునే దుర్మార్గాలు
- గ్రానైట్ రాళ్లతోనే నీకు సరైన సమాధానం
- రూ.2 వేల కోట్లు అడ్డంగా దోపిడీ చేశావు
- వందల ఎకరాలు భూములు కబ్జా చేశావు
- నేర సామ్రాజ్యంతో విర్రవీగిపోతున్నావు
- కూటమి రాగానే శిక్ష పడేలా చేస్తాం
- పిన్నెల్లి పైశాచికం పుస్తకావిష్కరణలో టీడీపీ నేతల ధ్వజం

మంగళగిరి,మహానాడు: ప్రభుత్వం అండ చూసుకుని పిన్నెల్లి పైశాచికత్వం తారా స్థాయికి చేరిందని టీడీపీ నేతలు ఆరోపించారు. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరాచకాలు, దోపిడీ విధానాలపై తెలుగుదేశం పార్టీ పిన్నెల్లి పైశాచికత్వం అనే పుస్తకాన్ని రూపొందించింది. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఈ పుస్తకాన్ని టీడీపీ నేతలు దేవినేని ఉమా మహేశ్వరరావు, బుద్దా వెంకన్న, పిల్లి మాణిక్యరావు, మరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ధారూనాయక్, హైకోర్టు న్యాయవాది పారా కిషోర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు పిన్నెల్లిపై ధ్వజమెత్తారు.


### ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకుని అరాచకాలు

బుద్దా వెంకన్న మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలో రాజశేఖర్ రెడ్డి హయాంలో దేవాలయాల్లో విగ్రహాలు దొంగ తనం చేసిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఎమ్మెల్యే సీటు ఇచ్చారు. ఆ ఎన్నికల్లో అతను గెలిచాడు. అప్పటినుంచి అతను, అతని సోద రుడు చేసే అరాచకాలకు అడ్డురాకుండా ఏలుతున్నాడు. అధికారాన్ని అడ్డుపె ట్టుకుని పిన్నెల్లి 2 వేల కోట్ల దోపిడీ చేశాడు. పిన్నెల్లి పాలనలో 8 హత్యలు, 79 దాడులు జరిగాయి. ముఖ్యంగా బడుగు, బలహీనవర్గాలు, మైనార్టీలపై దాదాపు 51 దాడులు జరిగాయి. ఎన్నికల రోజున మేము మాచర్లకు వెళితే మా తరపున వచ్చిన లాయర్ కిశోర్‌పై కూడా దాడి చేసి తల పగులగొట్టారు. ఆయన జీవిత చరిత్ర అంతా కూడా నేర చరిత్రే.

### దొంగతనం చేయలేదని ప్రమాణం చేస్తావా?

జగన్‌ది కూడా నేర మనస్తత్వం అందుకే జగన్‌కు పిన్నెల్లి అంటే ఇష్టం. దేవాలయాల్లో విగ్రహాలు దోచుకోలేదని పిన్నెల్లి మాచర్ల సెంటర్‌లో భార్యా, పిల్లలతో వచ్చి ప్రమాణం చేయగలవా అని చాలెంజ్ విసిరారు. సోదరుడు కూడా దొంగే. ఇద్దరు కలిసి మాచర్ల నియోజకవర్గంలో మారణ హోమం సృష్టించారు. గతంలో ఎన్నిక లప్పుడు అనేక చోట్ల రీ పోలింగ్ జరిగేది. నేడు రీ పోలింగ్ ఎక్కడా జరగడంలేదు. ఒక్క మాచర్లలోనే జరుగు తోంది. పిన్నెల్లి అక్కడి ఈవీఎంలను పగలగొట్టడంతోనే ఈ పరిస్థితి నెలకొంది. ఓట్లు పడలేదని ఓర్వలేక అక్కడ అరాచ కాలు సృష్టించి ఈవీఎంలు పగులగొట్టారు. నియోజకవర్గం మొత్తం ఎన్నికలు ఆపేయాలని పన్నాగం పన్నారు.

### గ్రానైట్ రాళ్లంటే ఇష్టం



ప్రకాశం, బాపట్ల, పల్నాడు జిల్లాల నుంచి మాచర్ల మీదుగా ఇతర రాష్ట్రాలకు వెళ్లే గ్రానైట్‌పై ట్యాక్స్ వేసి దాదాపు 1200 కోట్లు దోచుకున్నాడు. కొందరికి అన్నం, కూర అంటే ఇష్టమైతే పిన్నెల్లికి గ్రానైట్ రాళ్లంటే ఇష్టం. ఎవరిమీదైనా కోపమొస్తే ఆ రాళ్లతోనే కొట్టి ఆ ముచ్చట తీర్చుకుంటాడు. ఆత్మకూరు, రాయవరం, అలు గురాజుపల్లి, అడిగొప్పల, అమ్మవారిగుడి పరిసర ప్రాంతాల్లో గ్రానైట్ తవ్వకాల్లో దాదాపు 70 కోట్లు కొట్టేశారు. కన్నగుంట్ల, వేల్పూరు మండలంలో కంకర తవ్వి 40 కోట్లు దోచుకున్నాడు. మాచర్లలో సీసీ రోడ్లు వేసినా, ఎక్కడైన కాలువ మరమ్మ తులు చేసినా ఏ చిన్న నిర్మాణం చేపట్టినా పిన్నెల్లికి 5 శాతం వాటా కావాలి. 10 లక్షల వర్క్ జరుగుతుంటే దాంట్లో రూ.50 వేలు లంచం ఇవ్వాల్సిందే. రైతులు తమ పొలాల పాస్ పుస్తకాలకు అప్లై చేస్తే రూ.15 వేలు చెల్లించాల్సి ఉంటుంది.

జగన్‌ని మించిన సైకో పిన్నెల్లి. రేపు పలానా పలానా వారు వస్తున్నారు. వారిపై దాడి చేసి చంపితే ఇంతిస్తానని వేలం పాట పెట్టాడు. మున్సిపల్ ఛైర్మన్ పదవి ఇస్తానంటే అప్పటి దాక ఆ తురకా కిశోర్‌కి కౌన్సిలర్ సీటు కూడా లేదు. 2024 తరువాత ప్రజల చేత సమాధానముంటుంది. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజల్లో చక్కగా తిరగగలవా? మాచర్ల ప్రజలే నీకు గ్రానైట్ రాళ్లతో బుద్ధి చెబుతారు.

### అల్లర్లకు కారణమైనవారికి త్వరలోనే బుద్ధి చెబుతాం

హైకోర్టు అడ్వకేట్ కిషోర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో మార్చి 11న మాచర్లలో జరిగిన హింసలో గాయపడ్డాను. మాచర్లలో లా అండ్ ఆర్డర్ అదుపులో ఉండదు. కొందరు పోలీసులు యూనిఫామ్ కూడా వేసుకోరు. పిన్నెల్లి పాలేరుల్లా కొందరు పోలీసులు ఉన్నారు. వారిలో ఒకతను భక్తవత్సల రెడ్డి. అతను ఒంగోలు వెళ్లినా పిన్నెల్లి సేవలోనే తరిస్తున్నాడు. మా మీద జరిగిన దాడిలో పోలీసులు సక్రమంగా వ్యవహరించేలేదనే ఉద్దేశంతో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాం. వేసవి తరువాత విచారణ జరుగుతుంది. ఈవీఎం ధ్వంసం కేసులో బెయి ల్ తెచ్చుకున్నాడు. పిన్నెల్లిపై ఇంకా 307, హత్యాయత్నం కేసులు కూడా ఉన్నాయి. వాటిపై కూడా బెయిల్ తెచ్చుకున్నాడు. మాపై దాడి చేయడానికి ప్రయత్నించిన వారిని పట్టుకోవడానికి కనీస ప్రయత్నం చేయలేదు. పోలీసు గన్ మెన్ ఎక్కడుం టాడో వారికి తెలుసు.. అతనే ఈ కథంతా నడిపాడు. కారంపూడిలో హింస చేశా రు. పోలీసులకు బాస్‌లా వ్యవహరిస్తున్నాడు. ఇది ఎక్కువ రోజులు సాగదు. ప్రజా స్వామ్యబద్ధంగా వారికి సమాధానం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి.

### పిన్నెల్లికి ప్రజల చేతిలో బడితపూజ తప్పదు

పిల్లి మాణిక్యరావు మాట్లాడుతూ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పైశాచికత్వంతో విర్ర వీగాడు. అన్ని వివరాలతో నేడు పుస్తకాన్ని విడుదల చేయడం జరిగింది. ఈ ఐదేళ్లలో పిన్నెల్లి విపరీతమైన అరాచకాలు సృష్టించాడు. అనేక దారుణాలకు పాల్పడ్డాడు. 200 కోట్ల రూపాయలు ప్రజా ధనాన్ని దోపిడీ చేశాడు. పిన్నెల్లి రోడ్డుపైకి వస్తే బందిపోటు దొంగలను కొట్టినట్లుగా కొడతారు.

### పిన్నెల్లిని మాచర్ల నుంచి బహిష్కరించాలి

ధారూ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మాచర్ల నియోజకవర్గం గురించి చర్చ నడుస్తోంది. నియోజక వర్గానికి మచ్చ తెచ్చిన దుర్మార్గులు పిన్నెల్లి సోదరులు. 20ఏళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న పిన్నెల్లి మాచర్లలో అభివృద్ధిని ప్రజలకు దూరం చేశాడు. పిన్నెల్లి పాలనలో మాచర్ల నియోజకవర్గంలో వందలాది కుటుంబాలు సర్వనాశనం అయ్యాయి. పిన్నెల్లి పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను పిన్నెల్లి తన రాజకీయ లబ్ధికోసం అణగదొక్కుతూ వచ్చాడు. తాగడానికి మంచినీళ్లు అడిగితే గిరిజన మహిళ సామూ బాయిని ట్రాక్టర్‌తో తొక్కించి హత్య చేశారు. టీడీపీ కార్యకర్త తోట చంద్రయ్య, జాలయ్యలను దారుణంగా పిన్నెల్లి అనుచరులు హత్య చేశారు. ఎస్సీ, ఎస్టీల భూములను కూడా పిన్నెల్లి దోచుకున్నాడు. నాగార్జు నసాగర్ రోడ్డులో 30 ఎకరాల ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురయ్యాయి. ఎత్తిపోతల వద్ద కొంత భూమి, విమానాశ్రయం వద్ద 200 ఎకరాల భూమి కబ్జాకు గుర య్యాయి. మాచర్లలో ఎక్కడ చూసినా కబ్జాలే. పోలీసు వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయిపోయింది. అనిల్ కుమార్ రెడ్డి అనే వ్యక్తి నాగార్జునసాగర్ ఎస్ఐ పూర్తిగా వైసీపీ ఏజెంట్‌లా పనిచేస్తున్నాడు. ఇలాంటి వ్యక్తికి పోస్టింగ్ ఇచ్చి ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేయిస్తోంది. పిన్నెల్లిని మాచర్ల నుంచి బహిష్కరించాలి. సభ్యత్వాన్ని కూడా రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాను.

### జగన్‌రెడ్డిని చూసుకుని పిన్నెల్లి ఆగడాలు హద్దు మీరాయి

దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ టీడీపీ పాలనలో ప్రశాంతంగా ఉన్న పల్నాడులో వైసీపీ పాలనలో పల్నాడు వల్లకాడుగా మారింది. పిన్నెల్లి పైశాచికం, రూ. 2లక్షల ఆదాయం నుంచి రూ. 2 వేల కోట్ల స్థాయికి ఎలా ఎదిగాడో జగన్ నేర సామ్రాజ్యానికి సంబంధించిన ఓ కేస్ స్టడీ. ఈవీఎంలను బద్దలు కొట్టిన వాడిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరాల్సింది పోయి..పిన్నెల్లి వీడియో బయటకు ఎలా వచ్చిందో విచారణ చేయాలని సిగ్గువిడిచి మాట్లాడు తున్నారు. పిన్నెల్లి చేసిన అరాచకాల్లో 79 కేసుల్లో 51 కేసులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై చేసిన దాడు లకు సంబంధించినవే. చేరెడ్డి మంజుల అనే టీడీపీ పోలింగ్ ఏజెంట్ పై పిన్నెల్లి అనుచరులు గొడ్డలితో దాడి చేసినా మంజుల ఎక్కడా వెనక్కి తగ్గకుండా పోలింగ్ ప్రక్రియలో పాల్గొంది. పల్నాటి పౌరుషాన్ని తెలియజేసింది. సరస్వతి పవర్ భూము ల కుంభకోణంలో పిన్నెల్లి సోదరులు రైతులపై దాడులు చేశారు. అప్పటి నుంచి పిన్నెల్లి అరాచకాలు మొదలయ్యాయి. సీఐపై పిన్నెల్లి దాడులు చేసినా వైసీపీ పాలనలో పట్టించుకోలేదు. ఇలాంటి పిన్నెల్లికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారు. రానున్న కాలంలో పిన్నెల్లి తగిన మూల్యం చెల్లించుకుంటాడు. పిన్నెల్లిపై ఉన్న కేసులన్నింటినీ కోర్టులో నిరూపించి తగిన శిక్షపడేలా చర్యలు తీసుకుంటాం.

3

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 30, మే 2024



## బీర్ల కొరత పేరుతో మరో దోపిడీకి తెరతీశారు

- కొత్త బ్రాండ్లకు అనుమతి ఎలా మంజూరు చేశారు?
- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.వి.సుభాష్

హైదరాబాద్:
బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర మీడియా ఇన్‌చార్జ్ ఎన్.వి.సుభాష్ మాట్లాడా రు. తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పెంచుకునేందుకు లిక్కర్ మార్గం ఎంచుకుంది.రాష్ట్రంలో బీర్ల కొరత సృష్టించి, 5 కొత్త బ్రాండ్లను తీసుకొచ్చింది.కొత్త బ్రాండ్ల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పెంచుకునే ప్రయత్నం చేస్తోంది.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్సైజ్ శాఖ ద్వారా రూ.42 వేల కోట్ల ఆదాయం గడిరచింది. దాంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి కొత్త ఆశ పుట్టుకొచ్చింది.

**దీని వెనుక ఎవరు ఉన్నారు...**

సోం డిస్టిలరీస్ అండ్ బ్రూవరీస్ లిమిటెడ్ అనే కంపెనీ తన బ్రాండ్ బీర్లను అమ్ము కునేందుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. ఇది కాంగ్రెస్ మధ్యప్ర దేశ్‌కు చెందిన పెద్ద నాయకుడిదని తెలుస్తోంది. ఈ కొత్త బ్రాండ్ల ఎంట్రీ వ్యవహా రంలో ఇంకెవరెవరు ఉన్నారో అనే విషయంపై అనేక అనుమానాలు ఉన్నాయి. మధ్యప్రదేశ్‌కు చెందిన సోం డిస్టిలరీస్‌ను బ్యాక్ డోర్ ఎంట్రీగా తీసుకొచ్చింది. కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల ఫండిరగ్‌లో ఈ సంస్థ గురుదక్షణ కింద కీలకంగా వ్యవ హరించినట్లు ఆరోపణలున్నాయి. ఢిల్లీ పెద్దల సూచనల మేరకు కొత్త మద్యం బ్రాండ్లను తీసుకొచ్చి లిక్కర్ మీద ఆదాయం సమకూర్చుకోవడానికి ప్రయత్ని స్తోంది. మద్యం బ్రాండ్ కోసం మాకెవరూ దరఖాస్తు చేసుకోలేదంటూ మే 21న మంత్రి జూపల్లి ప్రకటించారు. కానీ, 5 కొత్త బ్రాండ్లకు ప్రభుత్వం అనుమతులు ఎలా మంజూరు చేసింది? అని ప్రశ్నించారు.

**రైతు సమస్యలను గాలికొదిలారు**

పత్తి విత్తనాలు అందుబాటులో లేకపోవడంతో నిరసన వ్యక్తం చేస్తే దుర్మార్గంగా పోలీసులు దాడికి పాల్పడ్డారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడమే కాక రైతుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. వ్యవసాయ రంగం పట్ల రేవంత్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. 100 రోజుల్లోనే వందలాది మంది రైతులు మరణించారు. కొందరు కరెంటు షాకులతో, మరికొం దరు ఆత్మహత్య చేసుకోవటం బాధాకరం. రేవంత్ రెడ్డికి సోనియా గాంధీ గారిని తెలంగాణ అవతరణ దినోత్సవాలకు ఆహ్వానించే ఉత్సుకతతో ఉన్నారు. ఏ హోదాలో ఆహ్వానిస్తున్నారనే దానిపై కాంగ్రెస్ నాయకుల నుంచి సమాధానం లేదు. బోగస్ మాటలు చెబుతూ శ్వేతపత్రాలు విడుదల చేస్తూ ఆరు హామీలకు పంగనామం పెట్టి అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. రేవంత్ రెడ్డికి రెండే తెలుసు నని, గాలి మోటార్లలో తిరుగుతూ గాలి మాటలు చెప్పి రైతులను, ప్రజలను గాలి కొదిలేయడం మొదటిదని, లిక్కర్ ద్వారా వచ్చిన ఆదాయం, కాంట్రాక్టర్లు, వ్యాపా రుల దగ్గర వేలకోట్లు ఆర్ ట్యాక్స్ వసూలు చేసి ఢిల్లీకి కప్పం కట్టడం రెండోదని ఎద్దేవా చేశారు.








## ఎన్టీఆర్ హుకుం..ఇందిర హడల్..

- ఆంధ్రప్రదేశ్ భవన్ నిమిషాల్లో ఖాళీ
- అదీ ఆత్మగౌరవం అంటే..అదీ తెలుగువారంటే...

మహానాడు:
1983లో ఎన్టీఆర్ పార్టీ పెట్టి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ఢిల్లీకి కర్టసీ కోసం ప్రధానమంత్రి ఇందిరాగాంధీని కలవడానికి వెళ్లారు. అధికారులు తమిళ నాడు భవన్‌లో బస ఏరాటు చేశారట. అదేంటి మనకు ఆంధ్రప్రదేశ్ భవన్ లేదా అని రామారావు అడిగారట. ఉంది ఉత్తరప్రదేశ్, బీహార్ కాంగ్రెస్ నాయకులు, రౌడీలు ఆక్యుపై చేశారు అని చెప్పారట. అయితే వాళ్లను ఖాళీ చేయించండి అన్నారట రామారావు గారు. అది అంత ఈజీ కాదు. కరుడు కట్టిన నేరస్తులు వాళ్లు అని అధికారులు చెప్పారట. అప్పుడు ప్రధానమంత్రి ఆఫీసుకు ఫోను కలపం డి అని రామారావు అడగటంతో అధికారులు భయపడ్డారట. నో..వెంటనే కలపండి అని హుకుం జారీ చేశారట. అప్పుడు రామారావు 48 గంటలు సమ యం ఇస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ భవన్‌ను ఖాళీ చేయించి మాకు అప్పజెప్పమని వార్నింగ్ ఇచ్చారు. ఆ దెబ్బకు ప్రధానమంత్రి ఆఫీసు విస్తుపోయింది అట. ఓ దక్షిణాది ముఖ్య మంత్రి వచ్చి ఢిల్లీలో ఇలా మాట్లాడటం ఇదే మొదటిసారి అని ఆశ్చర్యపోయారట.

వెంటనే ప్రధానమంత్రి ఇందిరాగాంధీతో మాట్లాడి మిలటరీ సహాయంతో ఆంధ్రప్రదేశ్ భవన్‌ను ఖాళీ చేయించి 48 గంటలలో అప్పజెప్పారట. తొలిసారిగా ముఖ్య మంత్రిగా ప్రధానమంత్రిని కలవకముందే జరిగిన సంఘటన ఇది. అదీ ఎన్టీఆర్ అంటే.. అదీ ఆత్మగౌరవం అంటే.. ఢిల్లీలో, భారతదేశానికి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు వారు అని ఒకరు ఉన్నారు అని తెలియజేసిన మహాను భావుడు నందమూరి తారకరామారావు. అలాంటి మహాను భావులను తలుచుకోవడం మన అదృష్టం.

## మజ్జిగ పంపిణీ ప్రారంభించిన డేగల

గుంటూరు:
నగర ఫ్యాన్సీ, స్టేషనరీ జనరల్ మర్చంట్స్ అసోసియేషన్, వాసవి క్లబ్, కింగ్స్ క్వీన్స్ వారి ఆధ్వర్యంలో బుధవారం ఫ్యాన్సీ ఫంక్షన్ హాలు దగ్గర మజ్జిగ పంపిణీ జరిగింది. టీడీపీ గుంటూరు నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో జుజ్జురు శేషా ప్రభాకరరావు, రంగ వెంకట రామ కృష్ణ, అచ్చుత నిరంజన్, రంగ చంద్రశేఖర్, అమర బాలవిశ్వేశ్వరరావు, ఏలూరి వెంకటేశ్వర రావు, పోలూరి బ్రహ్మమ ప్రకాష్, ఎల్.వి.కోటేశ్వరరావు, ఎస్.ఎల్. రాకేష్, గొడవర్తి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.




## కేజీహెచ్ సూపరింటెండెంట్‌పై స్టేషన్‌లో ఫిర్యాదు

- కోరిక తీర్చమని వేధిస్తున్నాడు...
- నర్సింగ్ గ్రేడ్ 1 అధికారిణి ఆవేదన

విశాఖపట్నం:
కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్‌కుమార్‌పై వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు అందింది. ఇటీవల కేజీహెచ్‌లో విధుల నుంచి సరెండర్ అయిన నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ -1 అధికారి విజయలక్ష్మి ఈ ఫిర్యాదు చేశారు. తనను లోబరుచుకుని అసభ్యకరంగా ప్రవర్తించే వారని, తన బలహీనత ను ఆసరాగా చేసుకుని తనకు రావాల్సిన ప్రమోషన్లకు అడ్డుపడేవారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తన కోరికను తీర్చమంటూ లొంగ తీసుకునేవాడు..ఇతర నర్సులను కూడా కోరికలు తీర్చేందుకు పంపించమనేవాడు..తనపై ఆరోపణలు మోపి తన ఉద్యోగాన్ని సరెండర్ చేయడానికి కూడా కారణమయ్యాడు అని వివరించారు. దీంతో అశోక్‌కుమార్‌ను స్టేషన్‌కు పిలిపించారు. ఏసీపీ మోజెస్ పాల్ ఆయనను విచారించారు. తనకు విజయలక్ష్మికి ఎలాంటి విభేదాలు లేవు. డీఎంఈ ఆమెను సరెండర్ చేస్తే దానికి కారణం తానేననే అపోహతో పోలీసులకు ఫిర్యాదు చేశారని వివరించారు.

## పట్టణ భారతదేశంలో బయట వనరుల నుండి
# రెట్టింపు ఆహార వినియోగం

**గ్రామీణ వర్గాల వారిలో అధిక కార్బో హైడ్రేట్స్**

**భారతదేశంలో ఆహార విధానాలు- పోషకాహార విశ్లేషణ**

(డా.యం.అఖిల మిత్ర,
ప్రకృతి వైద్యులు)




న్యూట్రిషన్ సైన్స్ పరిశోధన పురాతన విమర్శనాత్మకంగా ముఖ్యమైన రంగాల్లో మొదటిది, మానవ ఆరోగ్యం జీవన నాణ్యతను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. వివిధ జనాభా విభాగాల పోషకాహార అవసరాలను అర్థం చేసుకోవడంలో అలాగే ప్రతి ఉప సమూహానికి అనుగుణంగా ఆహార సిఫార్సు లను రూపొందించడంలో ఇది సహాయపడుతుంది. ఈ సిఫా ర్సులు పోషకాహార సమృద్ధిని సాధించే స్థిరమైన పద్ధతులను మాత్రమే కాకుండా ఆరోగ్య నిర్వహణ, వ్యాధి నివారణకు ప్రాధాన్యతనిస్తాయి.

ప్రభావవంతంగా ఉండటానికి, ఆహార మార్గదర్శకాలు తప్పనిసరిగా మార్కెట్ లభ్యత, ధర, స్థానిక ఆహార ప్రాధా న్యతలు, వ్యవసాయ పద్ధతులు, ఆహార అలవాట్లు విభిన్న జనా భాకు అనుగుణంగా వివిధ సామాజిక జనాభా-స్థాయి డైన మిక్స్ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. ఆహారం ఒక వ్యక్తి యొక్క పోషకాహార స్థితిని గణనీయంగా ప్రభావితం చేస్తుంది, వారి ఆరోగ్యంతో నేరుగా పరస్పర సంబంధం కలిగి ఉంటుంది.

సామూహిక సూచికలు సంఘాలు లేదా దేశాల శ్రేయస్సు ఆరోగ్యం యొక్క ప్రభావవంతమైన చర్యలుగా పనిచేస్తాయి. భారతదేశం వంటి దేశాలలో, విస్తృతమైన ఆహార వర్ణపటం దేశవ్యాప్తంగా పోషకాహార అంచనా అధ్యయనాలను అమలు చేయడంలో, అటువంటి విభిన్న ఆహారపు అలవాట్లకు అను గుణంగా ఉండే ఆహార సిఫార్సులను రూపొందించడంలో సవాళ్లను కలిగిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక దేశాల మాదిరిగానే భారతదేశం కూడా పోషకాహార లోప భారంతో పోరాడుతోంది, అధిక పోషకాహారం కారణంగా స్థూలకా యంతో బాధపడుతున్న వారి సంఖ్య పెరగడంతో పాటు సూక్ష్మపోషకాల లోపాల యొక్క అధిక ప్రాబల్యం కలిగి ఉంటుంది.

ఈ దృగ్విషయం వేగవంతమైన పట్టణీకరణ పర్యవ సానంగా ఉంది, కొవ్వులు, చక్కెరలు లేదా సోడియం అధికంగా ఉండే శక్తి-దట్టమైన ఆహారాల వైపు జనాభాలో గణనీయమైన భాగం ఆహారపు అలవాట్లను మార్చడానికి దారితీసింది, అదే సమయంలో పండ్లు, కూరగాయలు ఆహారం తీసుకోవడం తగ్గుతుంది. తృణధాన్యాలు వంటి ఫైబర్స్. పర్యవసానంగా, జనాభా లో వివిధ విభాగాలలో నాన్-కమ్యూనికేబుల్ వ్యాధులు సంబంధిత పరిస్థితులు




గణనీయంగా పెరిగాయి.

భారతీయులకు సమతుల్య మరియు ఆరోగ్యకరమైన ఆహారం కోసం మార్గదర్శకాలు ఉన్నప్పటికీ, రోజువారీ ఆచరణలో వాటిని సమర్థవంతంగా అమలు చేయడానికి అనేక అంశాలు ఆటంకం కలిగిస్తాయి. అటువంటి సిఫార్సులు కేవలం పోషకాహారం కంటే ఆహారంపై ఎక్కువ దృష్టి పెట్టడం, సాధారణ ప్రజలకు సులభంగా అర్థమయ్యే ఆకృతిలో అందించడం అత్యవసరం. పోషకాహార లోపం సంక్లిష్టమైన బహుముఖమైనవి. ఏది ఏమైనప్పటికీ, పోషకాహార ఆరోగ్యాన్ని నిలబెట్టుకోవడానికి ఆహారం ప్రధాన దోహదపడుతుంది.

అందువల్ల, పోషకాహార అంతరాలను సమర్థవంతంగా పరిష్కరించడానికి లక్ష్య జనాభా క్రమం తప్పకుండా ఏమి వినియోగిస్తుంది అనే సమగ్ర అవగాహనపై ఏదైనా ఆహార మార్గదర్శకాలు ఆధారపడి ఉండాలి. ఏదైనా జనాభాలో పోషకా హార ఆరోగ్యానికి ఆహార సమర్థత వైవిధ్యం కీలకమైన నిర్ణయా ధికారులు. దీన్ని దృష్టిలో ఉంచుకుని, వయస్సు, కార్యాచరణ స్థాయి, స్టాండర్డ్ ఆఫ్ లివింగ్ ఇండెక్స్ ప్రాంతాల వారీగా ఆహార సమూహం తీసుకోవడం మాక్రోన్యూట్రియెంట్ తీసుకోవడం విశ్లేషించడానికి ప్రయత్నాలు జరిగాయి.

అదనంగా, శక్తి, ప్రోటీన్, కొవ్వు కార్బోహైడ్రేట్‌లకు వివిధ ఆహార సమూహాల సహకారం, అలాగే ఎన్ఐఎన్ ప్రకారం వివిధ ఆహార సమూహాల నుండి పొందిన శక్తిని వినియోగించే జనాభా నిష్పత్తి. పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో అధిక బరువు ఊబకాయం యొక్క ప్రాబల్యంలోని వైవిధ్యాలు పరిశీలించబడ్డాయి. భారతదేశంలో పోషకాహార లోపం యొక్క మూడు రెట్లు భారాన్ని పరిష్కరించడానికి, దాని విభిన్న సాంస్కృ తిక మరియు ఆహార ప్రవర్తన పద్ధతులను పరిష్కరించడానికి ప్రాంతీయ-నిర్దిష్ట ఆహార-ఆధారిత వ్యూహాలను అభివృద్ధి చేయడానికి ఆహార సమూహాల పరంగా ఆహారం తీసుకోవడం అర్థం చేసుకోవడం చాలా కీలకం.

ఈ సమాచారం ఉత్పత్తి, ప్రాసెసింగ్, పంపిణీ, లభ్యతకు సంబంధించిన అంతర్-మంత్రిత్వ కలయికను సులభతరం చేస్తుంది, తద్వారా 2030 నాటికి 'జీరో హంగర్' లక్ష్యాన్ని సాధించడానికి ఆహారం పోషకాహార భద్రతను నిర్ధారిస్తుంది. లింగ, సామాజిక-ఆర్థిక స్థితి ఆధారంగా వివిధ పట్టణ గ్రామీణ వయోజన సమూహాలలో ఆహార సమూహాలు పోషకాల తీసుకోవడం పోల్చడం అనేక ముఖ్యమైన ఫలితాలను వెల్లడించింది. సామాజిక-ఆర్థిక స్థితిని పట్టణ మరియు గ్రామీణ భారతదేశంలోని వయోజన పురుషులు మహిళల ఆదాయ స్థాయిల ఆధారంగా పేద, సాధారణ మరియు సంపన్నులు అనే మూడు గ్రూపులుగా వర్గీకరించబడింది.

'తృణధాన్యాలు' అనే ఆహార సమూహం లో, తక్కువ సామాజిక-ఆర్థిక స్థితి కలిగిన వ్యక్తులు, ముఖ్యంగా స్త్రీలు, గ్రామీణ మరియు పట్టణ పరిస్థితులలో వారి పురుషుల కంటే 18% తక్కువగా వినియోగిస్తారు. అదేవిధంగా, గ్రామీణ పట్టణ డేటా రెండింటిలోనూ 'సాధారణ' 'అధిక' సామాజిక-ఆర్థిక వర్గాలలో మగ ఆడ మధ్య 15% నుండి 17% వ్యత్యాసం గమనించబడింది. పట్టణ గ్రామీణ సెట్టింగ్‌లను పోల్చినప్పుడు, పట్టణ వ్యక్తులు, లింగ లేదా సామాజిక-ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా, గణనీయంగా ఎక్కువ మొత్తంలో 'కూరగాయలు' (సమూహాలలో 35-55%ఎక్కువ) 'మూలాలు మరియు దుంపలు' (సమూహాలలో 26-50% ఎక్కువ. ) అన్ని సామాజిక-ఆర్థిక వర్గాలలో వారి గ్రామీణ ప్రతి రూపాల కంటే.

భారతదేశంలో ఆహార విధానాలు వివిధ జనాభా సమూహాలు, వయస్సు సమూహాలు, కార్యాచరణ స్థాయిలు, జీవన ప్రమాణాల సూచిక గ్రామీణ పట్టణ సెట్టింగ్‌లలో గణనీయమైన వైవిధ్యాలను ప్రదర్శిస్తాయి. జనాభా సమూ హాలలో ఒక సాధారణ పరిశీలన ఏమిటంటే, సిఫార్సు చేయబడిన స్థాయిలతో పోలిస్తే తృణధాన్యాలు అధికంగా తీసుకోవడం, పప్పుధాన్యాలు, పాలు, గింజలు, కూరగాయలు మరియు పండ్లు వంటి రక్షిత ఆహారాలను తగినంతగా తీసుకోకపోవడం గమనార్హం. ఏదేమైనా, ఈ సమూహాలలో పోషకాహార సంబంధిత నాన్-కమ్యూనికేబుల్ వ్యాధుల ప్రాబల్యం స్థాయిలతో ఈ పరిశీలనల ప్రభావం ధృవీకరించ బడాలి.

అన్ని వయసుల వారిలోనూ, గ్రామీణ సర్వేలు పట్టణ జనాభాతో పోలిస్తే 'తృణధాన్యాలు మిల్లెట్‌ల' యొక్క అధిక సగటు తీసుకోవడం చూపించాయి, కొన్ని గ్రామీణ సమూహాలు వారి పట్టణ ప్రత్యర్థుల కంటే 25% ఎక్కువ వినియోగిస్తు న్నాయి. దీనికి విరుద్ధంగా, పట్టణ వయస్సు వర్గాలు సాధా రణంగా వారి గ్రామీణ ప్రత్యర్థుల కంటే 'పప్పులు' ఎక్కువగా తీసుకుంటారు, ఇది వివిధ వయసుల వారికి తృణధాన్యాలు-పప్పు నిష్పత్తిని ప్రభావితం చేస్తుంది.

పట్టణ జనాభాలో 'పాలు & పాల ఉత్పత్తులు' 'కొవ్వులు & నూనెలు' అన్ని వయస్సుల మధ్య ఎక్కువ సగటు తీసు కోవడం, అలాగే 'చక్కెర' 'గుడ్లు మాంసం ఆహారం' అధిక వినియోగం. 'గింజలు నూనెగింజలు' 'గ్రీన్ లీఫీ వెజిటేబుల్స్' కూడా చాలా మంది పట్టణ ప్రాంతాల వారు అధిక పరిమాణంలో వినియోగిస్తారు.గ్రామీణ జనాభా తో పోల్చితే పట్టణ జనాభాలో 'వేర్లు దుంపలతో', 'ఇతర కూరగాయలు' 'పండ్లు' ఎక్కువగా తీసుకుంటారు.

అన్ని వయసుల వర్గాలలో గ్రామీణ భారతదేశంతో పోలిస్తే పట్టణ భారతదేశంలో బయట వనరుల నుండి ఆహార వినియోగం దాదాపు రెట్టింపు. మధ్యస్థ శక్తి విలువలు చాలా పట్టణ గ్రామీణ వయస్సు సమూహాల మధ్య పోల్చదగినవి, పట్టణజనాభాలో కొంచెం ఎక్కువ మధ్యస్థ ప్రోటీన్ తీసు కోవడం. పట్టణ ప్రాంతాల వయస్సు వారు కొవ్వుల యొక్క అధిక నిష్పత్తిలో వినియోగిస్తారు, అయితే గ్రామీణ వర్గాల వారు అధిక కార్బోహైడ్రేట్ తీసుకోవడం కలిగి ఉన్నారు..

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 29, మే 2024



## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో చంద్రబాబుకు ఘనస్వాగతం

- ఎన్నికల అనంతరం విశ్రాంతి కోసం అమెరికా పయనం
- విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన టీడీపీ అధినేత

హైదరాబాద్, మహానాడు:
టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటన ముగించుకుని బుధవారం ఉదయం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. పార్టీ నాయకులు, కార్య కర్తలు పెద్దఎత్తున శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకుని ఘనంగా స్వాగతం పలికారు.

స్వాగతం పలికిన వారిలో పెదకూరపాడు టీడీపీ అభ్యర్థి భాష్యం ప్రవీణ్ కూడా ఉన్నారు. ఎన్నికల అనంతరం బాబు విశ్రాంతి కోసం ఈనెల 19న ఆమెరి కా వెళ్లిన విషయం తెలిసిందే. దాదాపు పదిరోజుల పాటు సతీమణి భువనేశ్వరితో కలిసి అక్కడే గడిపారు. కౌంటింగ్ సమయం దగ్గర పడుతుండటంతో పర్యటన ముగించుకుని వచ్చారు.

## సజ్జల వాఖ్యలపై ఈసీకి ఫిర్యాదు



అమరావతి,మహానాడు:
ఎన్నికల కమిషన్‌ను కించపరిచే వాఖ్యలు చేసిన సజ్జల రామకృష్ణారె డ్డిపై చర్యలు తీసుకోవాలని నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం బుధవారం వెలగపూడి సచివాలయంలో ఎన్నికల కమిషన్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఎన్నికల కమిషన్‌కు చంద్రబాబు వైరస్ తాకిందని సజ్జల వాఖ్యలు చేయ డం గురించి వివరణ తీసుకుని అయనపై తగిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందించారు.

## ప్రజాపాలన అంటే పిల్లలాటగా ఉందా?


- ప్రభుత్వ గుర్తులు మార్చడం తుగ్లక్ చర్య
- మార్చాల్సి ఉంటే ప్రజలను ఒప్పించాలి
- లేకుంటే అసెంబ్లీలో చర్చ జరగాలి
- బీఆర్‌ఎస్ నేత దాసోజు శ్రవణ్ ట్వీట్
- అధికారిక చిహ్నం మార్పుపై మండిపాటు



హైదరాబాద్:
బీఆర్‌ఎస్ నేత, నగర ఇన్‌చార్జ్ దాసోజు శ్రవణ్ ట్విట్టర్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డిపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ప్రజల జీవితాలలో మార్పు తెస్తానని అధికారం హస్తగతం చేసుకుని ప్రజాభ్యుదయానికి సంబంధం లేకుండా ప్రభుత్వ గుర్తులను మార్చి తెలంగాణ చరిత్ర ఆనవాళ్లను తుడిచివేసే పనిలో పడటం తన అవివేకానికి, మూరత్వానికి మరుగుజ్జు మనస్తత్వానికి పరాకాష్ట అని వ్యాఖ్యానించారు. ప్రభుత్వాలు మారిన ప్రతిసారి ప్రభుత్వ గుర్తులు మార్చడం తుగ్లక్ చర్యగా అభివర్ణించారు. ఒకే వేళ రేపో మాపో భవిష్యత్తులో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోవాల్సి వస్తే ఆ తరువాత వచ్చే కొత్త ముఖ్యమం త్రి మరో కొత్త లోగో తేవాలా? ఏందీ తమాషా? ప్రజా పాలన అంటే పిల్లలాటగా ఉందా? ఉందా అని ప్రశ్నించారు. ఒకవేళ మార్చాల్సిన అవసరమే ఉంటే ప్రజల ను ఒప్పించి మెప్పించండి. అలాకాకుండా ముఖ్యమంత్రి, ఆయన వందిమాగధుల స్వంత నిర్ణయం కాకూడదని మండిపడ్డారు. అన్ని వర్గాలకు చెందిన సంప్రదిం పుల నిర్ణయం కావాలి.. కనీసం అసెంబ్లీలో అయినా చర్చ జరగాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఏది పడితే అది చేయడానికి ముఖ్యమంత్రి రాజు కాదు...కేవలం ప్రధాన సేవ కుడు మాత్రమే... అదికూడా శాశ్వతం కాదని వ్యాఖ్యానించారు.

## రెండు స్కామ్‌లపై దర్యాప్తునకు ఆదేశించాలి

- ఆ రెండు చట్టాలు తప్పనిసరిగా రద్దు చేయాలి
- మాజీ అధికారి పి.వి.రమేష్



అమరావతి, మహానాడు:
మాజీ అధికారి పి.వి.రమేష్ ట్విటర్ వేదికగా మరో ట్వీట్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో 1953 నుంచి భూమిలేని నిరుపేదలకు వారి జీవనో పాధి కోసం లక్షల ఎకరాల ప్రభుత్వ భూమిని అసైన్డ్ చేశారు. కానీ, అమ్మకానికి కాదు. ఏపీ అసైన్డ్ ల్యాండ్స్ (సవరణ) చట్టం 2023 ఈ భూములను ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర పేదల నుంచి తక్కువ ధరకు లాక్కోవడానికి ధనవంతులు, బలవం తులకు వరద ద్వారాలను తెరిచింది. 8 ఏసీలకు సంబంధించిన ఆరోపణ పై జార?ండ్ సీఎంకు జైలుశిక్ష పడిరది.. ఏపీలో వేల ఎకరాల ప్రభుత్వ భూములను 'కబ్జా' చేసిన రాజకీయ నాయకులు, అధికారులు, కాంట్రాక్టర్లు తదితరుల సంగ తేంటి? చట్టం 35/2003 రాష్ట్రం మరియు పేదల మధ్య పవిత్రమైన ఒడంబడిక ను ఉల్లంఘిం చింది మరియు వేల ఎకరాల విలువైన భూమిని స్వాధీనం చేసు కునేందుకు భూకబ్జాదారులను చురుకుగా ఎనేబుల్ చేసింది. చట్టం 35/ 2023, ల్యాండ్ టైటి లింగ్ చట్టం రెండూ తప్పనిసరిగా రద్దు చేయబడాలి. స్కామ్‌ను వెలికి తీసేందుకు దర్యాప్తును ఆదేశించాలని ట్వీట్ చేశారు.



## ముమ్మరంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లు

- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరుగుతున్న పనులు
- ట్యాంక్‌బండ్‌పై స్టాల్స్, ప్రదర్శనలకు వేదికల తయారు



హైదరాబాద్:
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల నిర్వహణకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు, యారా ప్రముఖులు హాజరయ్యే ఈ ఆవిర్భావ వేడుకల నిర్వహణకు సికిందరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో వివిధ శాఖలు పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తున్నాయి. జూల్కై 2న ఉదయం ముఖ్యమంత్రి గన్ పార్క్‌లో అమరవీరుల స్థూపానికి పూల మాలలు సమర్పించి నివాళులు అర్పించిన అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో పలు కార్యక్రమాలలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. పాల్గొనేందుకు వచ్చే వారి కోసం దాదాపు 20 వేల మంది పట్టే భారీ షామియానాలు ఏర్పాటు చేస్తున్నారు. వేసవి ఉండడంతో హాజరయ్యే ప్రజలకు, ప్రముఖులకు ఏ మాత్రం ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నారు. సభా ప్రాంగణంలో ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయనున్నారు. తాగునీటి సౌకర్యాలు, టాయిలెట్లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఎల్‌ఈడీ స్క్రీన్‌లు, కార్యక్రమం ల్కైవ్ ప్రసారానికి ఏర్పాట్లు చేశారు.







### ట్యాంక్‌బండ్‌పై సాంస్కృతిక కార్యక్రమాలు

జూన్ 2న సాయంత్రం ట్యాంక్‌బండ్‌పై పలు సాంస్కృతిక కార్యక్రమాలు, కార్ని వాల్, బాణసంచా లేజర్ షో, ఫుడ్, గేమింగ్ స్టాళ్లను ఏర్పాటు చేశారు. ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలకు ముఖ్యమంత్రి, మంత్రు లు, ఇతర ప్రముఖులు హాజరవుతారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన పలు సాంస్కృతిక కళా బృందాలచే కార్నివాల్ ప్రదర్శనలు ఉంటాయి. ప్రధాన స్టేజీపై పలు శాస్త్రీయ, జానపద, దక్కనీ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. తెలం గాణ రాష్ట్ర అధికారిక గీతం 'జయ జయహే తెలంగాణ'పై జాతీయ జెండాలతో మార్చ్ ఫాస్ట్ ఉంటుంది.

### మిరుమిట్లు గొలిపే ఫైర్ వర్క్స్ ప్రదర్శన

ట్యాంక్‌బండ్‌పై దాదాపు 80 స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ స్టాళ్లలో రాష్ట్రంలోని హస్త కళలు, స్వయం సహాయక బృందాలు తయారు చేసే వస్తువులు, చేనేత ఉత్పత్తులు, నగరంలోని పలు ప్రముఖ హోటళ్ల స్టాళ్లు ఏర్పాటు చేయనున్నారు. చిన్న పిల్లలకు గేమింగ్ షోలు ఏర్పాటు చేశారు.

## వాలంటీర్ ఇంట్లో నాటుబాంబులు

- పోలీసుల తనిఖీల్లో లభ్యం..తండ్రి వైసీపీ నేత
- ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారణ



పల్నాడు జిల్లా :
ఎన్నికల పోలింగ్ రోజున మొదల్కెన ఘర్షణలు పల్నాడు జిల్లాను ఇంకా అతలాకుతలం చేస్తున్నాయి. తాజాగా జిల్లాలో మరోసారి నాటు బాంబులు కలకలం రేపాయి. అలర్ట్ అయిన పోలీసులు వాటిని స్వాధీనం చేసుకుని నాటు బాంబులను దాచిన వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఎన్నికల పోలింగ్ సమ యంలో జరిగిన అల్లర్లను దృష్టిలో ఉంచుకుని పోలీసుల అలర్ట్ అయ్యారు. కౌంటింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఇంటిని జల్లెడ పడుతున్నారు. ఈ క్రమంలోనే బుధవారం బెల్లంకొండ నాగిరెడ్డిపాలెంలో పోలీసులు సోదాలు చేపట్టారు. ఓ వాలంటీర్ ఇంట్లో నాటు బాంబులు కనిపించా యి. వెంటనే వాటిని సీజ్ చేశారు. వాలంటీర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ వాలంటీర్ తండ్రి వైసీపీకి చెందిన నాయకుడు కావడం మరో విశేషం. దీంతో వాలంటీర్‌ను, అతని తండ్రిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ జరుపు తున్నారు. కొద్దిరోజులకు ముందు కూడా పలువురు వైసీపీ నేతల ఇళ్లలో నాటు బాంబులు, పెట్రోల్ బాంబులు దొరికాయి. జిల్లాలోని గురజాల నియోజకవర్గం పిన్నెల్లిలో వైసీపీ నేతల ఇళ్లలో పెట్రోల్ బాంబులు, నాటు బాంబులు లభించాయి. ఇప్పుడు నాగిరెడ్డిపాలెంలో నాటు బాంబులు దొరకడం కలకలం రేపుతోంది. కౌంటింగ్ సమయంలో ఎలాంటి అల్లర్లు సృష్టిస్తారోనని ప్రజల్లోనూ భయాందో ళనలు నెలకొన్నాయి.

విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబును బుధవారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో పెదకూరపాడు టీడీపీ అభ్యర్థి భాష్యం ప్రవీణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు అంశాలపై చర్చించారు.



5

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 30, మే 2024





# క్షతగాత్రులకు నాదెండ్ల మనోహర్ పరామర్శ

- తెనాలి ప్రభుత్వ వైద్యశాల పరిస్థితిపై ఆరా
- కూటమి వచ్చాక సౌకర్యాలు మెరుగు పరుస్తామని వెల్లడి

**తెనాలి:** ఇటీవల రేపల్లె సమీపంలో ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడి కొల్లిపర మండలానికి చెందిన 20 మంది గాయపడిన విషయం తెలిసిందే. వారు తెనాలి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. బాధితులను బుధవారం ఉదయం తెనాలి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ పరామర్శించారు. తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆర్థోపెడిక్ వైద్యుడు హనుమంతరావుకు సూచిం చారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ ఇటువంటి ఘటనలు జరగటం దురదృష్టకరమని వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తెనాలి ప్రభుత్వ వైద్యశాలలో గతంలో దాదాపు 1200 నుంచి 1300 మంది వైద్యసేవలు పొందేవా రని, జిల్లాలోనే అన్ని సౌకర్యాలు ఉన్న ఆసుపత్రిగా పేరుపొందిందని వివరించారు. ప్రస్తుతం ఇదే ఆసుపత్రిలో దాదాపు 300 మంది నుంచి 400 వరకు మాత్రమే వైద్యసేవలు పొందే పరిస్థితి ఉండటం దురదృష్టమన్నారు. తాము వచ్చిన తర్వాత వైద్యశాలను మరింత మెరుగుపరుస్తామని తెలిపారు.

# ప్లాస్టిక్ రహిత జోన్‌గా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్

- కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి
- అదనపు చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలి
- నాలుగు ఆవాసాల ప్రజలను తరలించాలి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశం

**హైదరాబాద్:** జూలై నెలాఖరులోగా అమ్రాబాద్ టైగర్‌రిజర్వ్‌ను పూర్తిగా ప్లాస్టిక్ రహిత జోన్‌గా మార్చేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌ను ప్లాస్టిక్ ఫ్రీ జోన్‌గా మార్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై



బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో అటవీ, పంచాయతీరాజ్, కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో సీఎస్ సమావేశమై చర్చించారు. అమ్రాబాద్ టైగర్‌రిజర్వ్ ప్రాంతంలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగంపై నిషేధం అమలు చేయాలని ఆదేశించారు. కాగితపు సంచులు, గుడ్డ/జనపనార సంచులు, విస్తరాకులు మొదల్కైన పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయ ఉత్పత్తుల వినియోగం పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అమ్రాబాద్ అటవీ ప్రాంతం లో అదనపు చెక్‌పోస్టులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా, రాష్ట్ర



స్థాయి లలో సైన్ బోర్డులు ఏర్పాటు, హైవే వెంట స్థానిక వ్యాపారులకు అవగాహన కల్పిం చాలని తెలిపారు. అమ్రాబాద్ టైగర్‌రిజర్వ్ పరిధిలోని నాలుగు ఆవాసాల్లో నివాస ముంటున్న ప్రజలను తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. హరిత నిధి కింద ఉన్న నిధులను సంబంధిత వార్షిక సంవత్సరంలోనే వినియోగిం చుకోవాలని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని మైసమ్మ దేవాలయంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవాలని ఎండోమెంట్ శాఖ అధికారు లను సీఎస్ కోరారు.

ఈ సమావేశంలో అటవీ శాఖ ముఖ్యకార్యదర్శి వాణీ ప్రసాద్, పంచాతీరాజ్‌శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, పీసీసీఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్, టీఎస్‌పీసీబీ సభ్య కార్యదర్శి బుద్ధ ప్రకాష్ జ్యోతి, ఎండో మెంట్స్ కమిషనర్ హనుమంతరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# షిరిడి సాయి, ఇండో సోలార్‌లకు దోచిపెట్టిన జగన్

- పవర్ ప్రాజెక్టుల పేరుతో నాలుగు లక్షల ఎకరాలకు టెండర్
- రాష్ట్రంలో ద్విముఖ వ్యూహంతో జే గ్యాంగ్ భూ దోపిడీ
- మెగా ఇంజనీరింగ్, యాక్సిస్ ఎనర్జీలకు ధారాదత్తం
- ఫలితంగా ఎన్నికలకు వేల కోట్ల క్విడ్ ప్రోకో
- పవర్ ప్రాజెక్టుల అగ్రిమెంట్ల రద్దుతో తన సంస్థలకు మేళ్లు
- విశాఖ, ఉత్తరాంధ్రలోనూ పెద్దఎత్తున భూమాఫియాకు తెర
- విశాఖలో నిత్యకృత్యమైన వైకాపా నాయకుల అరాచకాలు
- ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌తో విచారణ అవసరం ఉంది
- బీజేపీ ముఖ్య అధికారప్రతినిధి లంకా దినకర్

**విశాఖపట్నం:** గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో భూదోపిడీ రెండు రకాలుగా జరిగిందని బీజేపీ ముఖ్య అధికారప్రతినిధి లంకా దినకర్ ఆరోపించారు. విశాఖపట్నంలో బుధవారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూదోపిడీలో ప్రాజెక్టు ల పేరుతో దోపిడీ మొదటిదని తెలిపారు. వైకాపా నాయకుల ప్రోద్బలంతో భూకబ్జాలు, బెదిరించి తక్కువ ధరకు లాగేసుకోవడం, డీ పట్టా భూములు సొంతం చేసుకోవడం, అక్రమ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ల ద్వారా దోపిడీ చేయడం భూదోపిడీలో రెండవ వ్యూహమని చెప్పారు.

## పవర్ ప్రాజెక్టుల పేరిట భూదోపిడీ

జగన్ అస్మదీయులు విండ్, సోలార్ పవర్ ప్రాజెక్టుల కోసం దాదాపు నాలుగు లక్షల ఎకరాలను రాష్ట్రవ్యాప్తంగా దోచేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. షిరిడి సాయి ఎలక్ట్రికల్స్, ఇండో సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలకు రాష్ట్రంలో భూవనరులను అప్పనంగా జగన్ దోచిపెట్టారు. జగన్‌కు విశ్వేశ్వర రెడ్డి మధ్య క్విడ్ ప్రో కో నడిచింది. రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో వేలాది కోట్ల రూపాయ లు వైకాపా అభ్యర్థులకు షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ అధినేత విశ్వేశ్వర రెడ్డి నుంచి అందినట్లు సమాచారం. యాక్సిస్ ఎనర్జీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ ఆగ డాలను ప్రశ్నించిన అనంతరం ఈఆర్సీ 794.90 మెగావాట్ల పవర్ ప్రాజెక్టు రద్దు చేసిన విషయం తెలిసిందే. యాక్సిస్ ఎనర్జీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, సోలార్ విండ్ హైబ్రిడ్ పవర్ ప్రాజెక్టులకు సంబంధించిన షరతులు పూర్తిగా ఉల్లం ఘించి రాయలసీమలో వేలాది ఎకరాల భూములు ధారాదత్తం చేయడానికి ఉపక్ర మించారు. ఇండోసోల్ సంస్థ సోలార్ ప్యానల్ తయారీ సంస్థ కోసమని చెప్పి క్యాప్టివ్ పవర్ అంటూ 7500 మెగావాట్ల పవర్ ప్రాజెక్టులు చూపి లక్షల ఎకరాల భూ దోపిడీ చేశారు.

## కంపెనీలతో జే గ్యాంగ్ వ్యూహం

ఈ రంగంలో ఏ మాత్రం అనుభవం లేని పెట్టుబడి సామర్థ్యం లేని ఈ కంపెనీలకు ఇంత పెద్దఎత్తున ప్రాజెక్టులను కేటాయించడం వెనకాల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎంఓయూలు, జీవోలు, భూముల సంతర్పణ ప్రతులు పరిశీ లించి ఆడిట్ చేస్తే నిర్ఘాంతపోయే నిజాలు బట్టబయలు అవుతాయి. ఈ సంస్థలకు పెట్టుబడులు మద్యం, శాండ్ మాఫియా ద్వారా జే గ్యాంగ్ సంపాదించిన వనరు లను వినియోగించారు. ఇంత పెద్దఎత్తున వనరుల దోపిడీతో ఏర్పాటు చేసిన ఈ ప్రాజెక్టులను భవిష్యత్తులో అనుమతులతో సహా అంతర్జాతీయ కంపెనీలకు



అమ్మివేయడానికి వ్యూహం రచించారన్న అనుమానం కలుగుతోంది. కంపెనీ విలువ మూల్యాంకనానికి అతి ఎక్కువ ధర చూపి చౌకగా లక్షల ఎకరాల భూమి దోచేశా రు. ఆ మొత్తం అధికారికంగా జే గ్యాంగ్ దోపిడీకి దారులే. జగన్ అస్మదీయులు రాయలసీమ, ఉత్తరాంధ్ర భూముల దోపిడీ కోసం వైకాపా ప్రభుత్వం మొత్తం తలుపులు తెరిచారు.

ఎన్నికల ఒక సంవత్సరం ముందు నుంచి ప్రాజెక్టుల పేరుతో జగన్ అస్మదీయులకు చేసిన భూ సంతర్పణ, అంతకుముందు ప్రాజెక్టుల అనుమ తుల కోసం చేసిన అకృత్యాలపై విచారణ జరపాల్సిన అవసరం ఉంది.

## గ్రీన్ కో, మెగా ఇంజనీరింగ్‌కు ప్రాజెక్టులు

కాకినాడ వైకాపా ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చలమలశెట్టి సునీల్‌కు సంబంధించిన గ్రీన్ కో సంస్థకు అక్రమంగా కర్నూలు జిల్లాలో పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్టు కేటాయించారు. అలానే జగన్ జేబు సంస్థ, అత్యంత విఫలమైన మెగా ఇంజనీర్‌కు సీలేరు వద్ద పంపు స్టోరేజ్ పవర్ ప్రాజెక్ట్ అక్రమంగా కట్టబెట్టారు. పోలవరం, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్, వెలిగొండ ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడంలో విఫలమైన మెగా ఇంజనీరింగ్‌కు మరలా అనేక ప్రాజెక్టులను అక్రమంగా కట్టబెట్టిన వైనం చూస్తే ఏ విధంగా అక్రమాలకు పాల్పడ్డారో తెలుస్తుంది. మెగా ఇంజనీ రింగ్ సంస్థ సీఆర్‌డీఏ పరిధిలోని ఎలక్ట్రికల్ వర్క్‌లకు సంబంధించిన కేబుల్, ఇతర పరికరాలను అక్రమంగా సీఆర్‌డీఏ అనుమతి లేకుండా విశాఖపట్నంకు తరలించి అక్కడి నుంచి వాటిని సప్లై చేసిన కంపెనీలకు తిరిగి వెనక్కి ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ అనే సంస్థ కు గత మూడు సంవత్సరాలలో ట్రాన్స్‌ఫార్మర్లు, కేబుల్స్, ఎలక్ట్రికల్ మీటర్లు, ఇతర సామగ్రి సరఫరాకు అత్యధిక ధరలు చెల్లించి రాబోయే ఐదు సంవత్సరాలకు సరిప డా మెటీరియల్స్‌ను డంపు చేసి తద్వారా అక్రమ మార్గంలో వచ్చిన నగదును జగన్ బినామీ ఖాతాలకు మళ్లించారని అని ఆరోపణలు వస్తున్నాయి. జూన్ 4 తర్వాత ఏర్పడే కూటమి ప్రభుత్వం మెగా ఇంజనీరింగ్, షిరిడి సాయి ఎలక్ట్రికల్స్, ఇండోసోల్, యాక్సిస్ ఎనర్జీస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మొదలగు సంస్థలు చేసిన అక్రమా లపై వెంటనే ఒక ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి విచారణ జరిపించి జరిగిన అవినీతి అక్రమాల నిజాలు నిగ్గులను తేల్చాల్సిన అవసరం ఉందని ప్రజలు భావిస్తున్నారు.

## అగ్రిమెంట్ల రద్దు : జగన్ సంస్థలకు మేళ్లు

వైకాపా ప్రభుత్వం పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లు రద్దు చేసిన అనంతరం కోర్టు ఉత్తర్వుల ప్రకారం సుమారు ఎనిమిది వేల కోట్ల రూపాయలను ఫిక్స్‌డ్ చార్జీల కింద సంబంధిత కంపెనీలకు చెల్లించమని ఉత్తర్వులు వచ్చిన నేపథ్యంలో ఆ మొత్తంలో రూ.1600 కోట్ల వరకు అవినీతి చేసి ఆ నిధులు ఆ కంపెనీలకు విడు దల చేయడం జరిగిందని ఆరోపణలు ఉన్నాయి. దీనిలో జగన్ సంస్థలకు అత్యధిక మేలు జరిగిందనే ఆరోపణలు కూడా ఉన్నాయి. రాబోయే ప్రభుత్వం పవర్ ప్రాజె క్టులు, వాటికి చేసిన భూముల కేటాయింపుపైన లాలూచీపడి అవినీతి చేసిన వ్యక్తులు, సంస్థలు, అధి కారులపై విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

## వైజాగ్, ఉత్తరాంధ్రలో భూమాఫియా

అధికార పార్టీ స్థానిక ఎంపీ, రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్యేలు, నామినేటెడ్ పదవు లున్న వారు కొంతమంది అధికారులు, గుండాలతో కుమ్మక్కై వైజాగ్‌లో భూ మాఫియాను విచ్చలవిడిగా ప్రోత్సహించారనే ఆరోపణలు ఎక్కువగా ఉన్నాయి. కడప నుంచి విశాఖపట్టణంకు భూమాఫియా కబ్జాల కోసమే విమాన సర్వీసులు నడిపారనే ఆరోపణలున్నాయి. రుషికొండను బోడి గుండు చేసిన ఉదంతం నుంచి సముద్ర తీరప్రాంతం భూములు, చాలా ఖరీదైన వాణిజ్య, వ్యాపార కట్టడాలను బెదిరించి చౌకగా వైకాపా నాయకులు కొట్టేశారని విశాఖ ప్రజలు చెబుతున్నారు. విశాఖ చుట్టూ చిన్న, మధ్యతరగతి కుటుంబాల భూములు కబ్జా చేయడం లేదా నామమాత్రపు ధరలకు బలవంతంగా వైకాపా నాయకులు లాగేసుకున్నారని స్థాని కులు చెబుతున్నారు. దసపల్లా భూములు 17 శాతం భూమి యజమానులకు ఇచ్చి మిగిలిన 83 శాతం బలవంతంగా స్థానిక వైకాపా ప్రజా ప్రతినిధి దోచుకున్నారు. భూమి అభివృద్ధి అగ్రిమెంట్లలో భూయజమాని వాటా 40 శాతం నుంచి 60 శాతం మధ్య ఉంటుంది. కానీ, బలవంతంగా వాటిని లాక్కున్నారు.

## భూ అనుసంధానం వెబ్‌సైట్లపైనా అనుమానం

వందల కోట్ల విలువైన మాన్సాస్ ట్రస్ట్ భూములను దోచేయడానికి రాష్ట్ర మంత్రులు గోతికాడ నక్కల్లా ఎదురుచూస్తున్నారు. విశాఖపట్టణంలో రాష్ట్ర సీఎస్ తనయు డిపై 800 ఎకరాల అసైన్డ్, డీ పట్టా భూముల స్కాం ఆరోపణలు రావడం దౌర్భాగ్యం. గడచిన కొన్నినెలలుగా భూములకు అనుసంధానం అయిన వెబ్‌సైట్లు పనిచేస్తున్న విధానం వెనుక భారీ భూదోపిడీ ఉందని ఇట్టే అర్థం అవుతుంది. కరోనా సమయంలో కడప నుంచి తెప్పించిన మాఫియాతో స్థానిక వైజాగ్‌లో ఒక ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి వారి భూమిని లాగేసుకోవడానికి బెదిరించారు. ఆ వ్యక్తి సుప్రీంకోర్టు దాకా వెళ్లవలసిన దుస్థితి. ఎంతమంది ప్రజలు ఇంత పోరాటం చేయగలరు.

## భూ మాఫియాపై ప్రత్యేక టాస్క్‌ఫోర్స్

ఎన్నికల అనంతరం రాష్ట్ర మంత్రులు, సీఎస్ విశాఖలో ఎందుకు పర్యటించారు అంటే సరైన సమాధానం వారి నుంచి రావడం లేదు. ప్రజలు మాత్రం వేలాది డీ పట్టా భూముల దందా కోసం అంటున్నారు. ప్రభుత్వ, అటవీ భూములు దాటుకు ని డీ పట్టా భూములు, ప్రైవేట్ భూములు కబ్జాలకు గురి కావడం లేదా బెదిరించి నామమాత్రపు ధరకు లాక్కోవడం విశాఖలో వైకాపా నాయకులకు నిత్యకృత్యం అయిందని అర్థం అవుతుంది. సింహాచలం దేవాలయం భూములు చాలావరకు వైకాపా నాయకులకు అన్యాక్రాంతం అయ్యాయని ఆరోపణలున్నాయి. ఇలా అక్ర మంగా భూదోపిడీ చేసి సంపాదించిన సొమ్ముతో వైకాపా నాయకులు వందలాది కోట్లు ఎన్నికలలో ఖర్చు పెట్టారు. విశాఖ కార్యనిర్వాహక రాజధాని అని చూపించి దోచిన భూములతో ఇన్‌సైడర్ ట్రేడిరగ్‌కు వైకాపా ప్రజాప్రతినిధులు పాల్పడ్డారు. ఇప్పుడు సీఎస్ వంటి అధికారుల తనయుల పేరు పొక్కడం అనేక అనుమానాలకు తావిస్తుంది. రాష్ట్రంలో పవర్ ప్రాజెక్టుల పేరుతో భూదోపిడీ, విశాఖ, ఉత్తరాంధ్రలో విచ్చలవిడి భూమాఫియా ఆగడాలపై రాబోయే నూతన ప్రభుత్వం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

విశాఖ భూమాఫియా బాధితులకు బీజేపీ అండగా ఉండి న్యాయం కోసం పోరాడుతుంది.

6

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 30, మే 2024

## పల్నాడు డీపీవోపై విచారణకు

# ఈసీ ఆదేశాలు

- టీడీపీ ఫిర్యాదుతో స్పందించిన ఎన్నికల సంఘం
- ఈవీఎం ధ్వంసంపై నివేదిక ఇవ్వాలని సూచనలు




**నరసరావుపేట:**

పల్నాడు డీపీవో విజయభాస్కర్‌రెడ్డిపై విచారణకు ఆదేశిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మాచర్ల నియోజకవర్గానికి ఆయన వెబ్ కాస్టింగ్ పర్యవేక్షణాధికారిగా ఉన్నారు.

పాల్వాయి గేట్ 202 బూత్‌లో మాచర్ల వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృ ష్ణారెడ్డి ఈవీఎంను ధ్వంసం చేసిన విషయాన్ని ఉన్నతాధికారులకు చెప్పకుండా గోప్యంగా ఉంచారు. దీంతో టీడీపీ నాయకులు ఆయనపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. దీంతో ఆ ఘటనపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని కలెక్టర్‌కు ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది.

# పాలిసెట్ అడ్మిషన్ల షెడ్యూల్‌లో మార్పులు

- కౌంటింగ్ దృష్ట్యా సవరణ నోటిఫికేషన్ జారీ
- జూన్ 7 నుంచి 10 వరకు ఐచ్ఛికాల నమోదుకు అవకాశం
- జూన్ 13న సీట్ల కేటాయింపు..14 నుంచి తరగతులు
- సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి



**అమరావతి:**

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్, జూన్ మొదటివారంలో రాష్ట్ర వ్యాప్తంగా మూడురోజుల పాటు 144 సెక్షన్ విధింపు కారణంగా విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు పాలిసెట్ 2024 అడ్మిషన్ల ప్రక్రియలో మార్పులు చేసినట్లు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, సాంకేతిక విద్య శిక్షణ మండలి చైర్మన్ చదలవాడ నాగరాణి తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం పాలిసెట్ ప్రవేశాలకు సంబంధించి నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో విభిన్న అంశాలను చర్చించి విద్యార్థులు, వారి తల్లిదం డ్రుల నుంచి వచ్చిన వినతుల మేరకు షెడ్యూల్‌ను ఖరారు చేశారు. అనంతరం అందుకు సంబంధించిన సవరణ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రవేశాలకు సంబంధించిన ఫీజు చెల్లింపు, ధృవపత్రాల వెరిఫికేషన్ తదితర ఆన్‌లైన్ ప్రక్రియ తేదీలలో ఎటువంటి మార్పు లేదని, జూన్ 2 వరకు అవకాశం ఉంటుందన్నారు. 3వ తేదీన ఉన్న ధృవపత్రాల వెరిఫికేషన్‌ను 6వ తేదీన నిర్వహిస్తామని, ప్రత్యేక కేటగిరి అభ్యర్థులకు సైతం ఇదే వర్తిస్తుందని పేర్కొన్నారు. జూన్ 7 నుంచి 10 వరకు కళాశాలల ఎంపిక నమోదుకు అవకాశం ఉంటుందన్నారు. జూన్ 11వ తేదీన ఐచ్ఛికాల మార్పుకు అవకాశం ఉంటుందన్నారు. జూన్ 13న సీట్ల కేటాయింపు పూర్తి చేస్తామని వివరించారు. జూన్ 14 నుంచి 19వ తేదీ వరకు 6 రోజుల లోపు ప్రవేశాలు ఖరారైన విద్యార్థులు అయా పాలిటెక్నిక్‌లలో వ్యక్తిగతంగా, ఆన్‌లైన్ విధానంలోనూ రిపోర్టు చేయాల్సి ఉంటుందన్నారు.

జూన్ 14వ తేదీ నుండే రాష్ట్ర వ్యాప్తంగా తరగతులు ప్రారంభం అవుతా యని పేర్కొన్నారు. ర్యాంకు కార్డులను వెబ్‌సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవచ్చని, ప్రవేశాల కౌన్సెలింగ్‌కు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో సాంకేతిక విద్యాశాఖ సంయుక్త సంచాలకులు వెలగా పద్మారావు, రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ మండలి కార్యదర్శి రమణబాబు, చీఫ్ క్యాంప్ ఆఫీసర్ విజయకుమార్, ఉపసంచాలకులు విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్స్‌ప్రెస్ రైలుకు 5 సాధారణ బోగీలు

- మహబూబాబాద్‌లో సాధన సమితి
- పీఎం దృష్టికి తీసుకెళ్లడమే లక్ష్యం

**తెలంగాణ, మహానాడు:**

మహబూబాబాద్ రైల్వేస్టేషన్‌లో జరిగిన ఓ ప్రమాద ఘటన ప్రధాన మంత్రికి కోటి ఉత్తరాలు రాసేందుకు నాంది పలికింది. అప్పటికే రద్దీగా ఉన్న జనరల్ బోగిలోకి ఎక్కేందుకు ప్రయత్నించిన తల్లికూతుళ్లు కిందపడడంతో కూతురు చనిపోగా, తల్లి కడుపులోని పిండం కూడా చనిపోయింది. మహబూబాబాద్ రైల్వేస్టేషన్‌లో కొన్ని నెలల క్రితం జరిగిన ఈ ఘటన అక్కడే ఉన్న డాక్టర్ అశోక్ పరికిపండ్లను కలచి వేసింది. ఈ ఘటనతో చలించిపోయిన ఆయన ప్రతి ఎక్స్‌ప్రెస్ రైలుకు 5 సాధారణ బోగీలు అందుబాటులోకి తీసుకురావాలనే డిమాండ్‌ను తెరపైకి తీసుకొచ్చాడు. 5 సాధారణ బోగీల సాధన సమితిని ఏర్పాటు చేసిన డాక్టర్ అశోక్ ప్రయాణికుల ఇబ్బందులను ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఎప్పు డో 20 ఏళ్ల క్రితం ఎక్స్‌ప్రెస్ రైలుకు 2 సాధారణ బోగీలనే విధానాన్ని తొలగించి ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా జనరల్ కోచ్‌లను పెంచాలని సామాజిక కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు.

# సబ్‌స్టేషన్‌లో షిఫ్ట్ ఆపరేటర్ రాసలీలలు

- సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారుల ఆదేశం
- పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు



**ఏలూరు జిల్లా:**

జంగారెడ్డిగూడెం పర్రెడ్డి గూడెం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో షిఫ్ట్ ఆపరేటర్ రాసలీలలు బయటపడ్డాయి. షిఫ్ట్ ఆపరేటర్ మహేశ్వరరెడ్డి విధులలో నిర్లక్ష్యం వహిస్తూ సబ్‌స్టేషన్‌లో ఒక మహిళతో నగ్నంగా నిద్రిస్తుండటాన్ని స్థానికులు గుర్తించారు. బుధవారం తెల్లవారుజామున నుంచి కరెంట్ సరఫరాలో అంతరా యం కలగడంతో స్థానికులు సబ్‌స్టేషన్‌లోకి వెళ్లగా ఆయన బండారం బయట పడిరది. దీంతో ఉన్నతాధికారులకు సమాచారం అందించడంతో అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్న ఆ షిఫ్ట్ ఆపరేటర్‌ను సస్పెండ్ చేశారు. మహేశ్వరరెడ్డిపై పోలీసు కేసు నమోదు చేశారు.



# పల్నాడు ఎస్పీ కార్యాలయానికి పిన్నెల్లి

**నరసరావుపేట, మహానాడు:**

మాచర్ల వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి హైకోర్టులో బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఆయనకు కొన్ని షరతులు విధించింది. ప్రతిరోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని, నరసరావుపేట పార్లమెంట్ పరిధిలోనే ఉండాలని ఆదేశించింది. దాంతో ఆయన హైకోర్టు అదేశాల మేరకు మంగళవారం అర్ధరాత్రి పల్నాడు ఎస్పీ కార్యాలయానికి చేరుకుని తన పూర్తి వివరాలు అందజేశారు.

# పట్టుకున్న ఆవుల వాహనాన్ని వదిలేశారు!

- మంగళగిరి రూరల్ పోలీసుల నిర్వాకం
- కాసుల కోసం మధ్యవర్తితో మంతనాలు







**గుంటూరు:**

శవాలపై పేలాలు ఏరుకునే రకం రాష్ట్రంలో పోలీసు వ్యవస్థది. డబ్బు కోసం ఎంతకైనా దిగజారతారు. వారి చేతివాటాన్ని నిత్యం మనం కళ్లముందు చూస్తూనే ఉంటాం. కాసులు వస్తున్నాయంటే మూగజీ వుల ప్రాణాలు కూడా తీస్తారనేందుకు ఈ ఘటనే నిదర్శనం. కాజ టోల్‌గేట్ దగ్గర మంగళగిరి రూరల్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ కంటై నర్‌లో ఆవులను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. 60కి పైగా ఆవులు ఉన్నట్లు ప్రాథమిక సమాచారం. పట్టుకున్న లారీని మంగళగిరి రూరల్ స్టేషన్‌కు కాకుండా గుంటూరుకు తరలించారు. అయితే కనీసం నిర్ధారణ చేసుకోకుండా మంగళగిరి పోలీసుస్టేషన్ సిబ్బంది వాహనాన్ని పంపించారు. లారీలో బర్రెలు ఉన్నాయో, ఆవులు ఉన్నాయో తెలియని అయోమయ స్థితిలో రూరల్ సీఐ సమాధానం చెబుతున్నారు. మధ్యవర్తి ద్వారా మంతనాలు నడుపుతూ కాసుల కోసం ఖాకీలు ఎదురుచూస్తున్నారు. మరోవైపు మూగజీవాల వేదన అరణ్య రోదనగా మారింది.

# టీటీడీ డిప్యూటీ ఈఈ శ్రీలక్ష్మి దంపతుల అరెస్ట్

- హత్యాయత్నం కేసులో నిందితులుగా గుర్తింపు
- మరో ఇద్దరిని కూడా అరెస్టు చేసిన అలిపిరి పోలీసులు


**తిరుపతి:**

హత్యాయత్నం కేసులో టీటీడీ డిప్యూటీ ఈఈ శ్రీలక్ష్మితో పాటు భర్త గిరీష్ చంద్రారెడ్డి, మరో ఇద్దరిని అలిపిరి పోలీసులు అరెస్టు చేశారు. ఈనెల 25వ తేదీన తిరుపతి ఎన్జీవో కాలనీలో వెంకటశివారెడ్డి అనే వ్యక్తిపై హత్యాయత్నం జరిగింది. అపార్ట్‌మెంట్ ముందే బైక్‌తో శివారెడ్డిని అడ్డగించి ఇద్దరు వ్యక్తులు మొద్దు కత్తితో తలపై నరకడంతో తీవ్రంగా గాయపడ్డాడు.

ప్రాణాపాయ స్థితిలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నాడు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేశారు. సీసీ కెమెరా ఆధారంగా నిందితులను గుర్తించారు. అపార్ట్‌మెంట్‌లో ఎదురెదురు ప్లాట్లలో శివారెడ్డి, శ్రీలక్ష్మి దంపతులు ఉంటున్నారు. శివారెడ్డితో వారికి గతంలో గొడవలు జరిగాయి. ఈ నేపథ్యంలో హత్యాయత్నం జరిగినట్లు తెలుస్తుంది.

# విజయవాడలో ఆరుగురు అధికారుల సస్పెన్షన్

- మరో ఇద్దరికి షోకాజ్ నోటీసులు
- కలుషిత నీటి సరఫరానే కారణం




**విజయవాడ:**

కలుషిత నీటి సరఫరా విషయంలో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన అధికారులపై చర్యలు చేపట్టారు. ఆరుగురు అధికారులను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇద్దరు అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. మొగల్రాజపురంలో కలుషిత నీరు తాగి వ్యక్తి మృతిచెం దగా ఆస్పత్రిలో 24 మంది చికిత్సపొందుతున్నారు. దీంతో మొగల్రాజపురంలో ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. వైద్యశిబిరం దగ్గర డీఎంహెచ్ఓ సుహాసిని పర్యవేక్షిస్తున్నారు. తాగునీటిని పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపించారు. పైప్‌లైన్ ద్వారా వచ్చే నీటిని తాగొద్దని సూచిస్తున్నారు.




# ఆరోగ్య బీమా రంగంలోకి ఎల్ఐసీ

**న్యూఢిల్లీ, మహానాడు**

వ్యాపారాన్ని పెంచుకునేందుకు ప్రభుత్వ రంగంలోని భారతీయ జీవిత బీమా కార్పొరేషన్ (ఎల్ఐసీ) ఆరోగ్య బీమా రంగంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఎల్ఐసీ చైర్మన్ సిద్ధార్థ్ మొహంతి స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. అవకాశం లభిస్తే ఇతర ఆరోగ్య బీమా కంపెనీలను కొనుగోలు చేసి వ్యాపారం పెంచుకునేందుకు తాము సిద్ధమని ప్రకటించారు. అయితే ఇది ఇంకా ప్రతిపాదన దశలోనే ఉందని, దీనిపై ఇంకా అంతర్గత చర్చ జరుగుతుందని వివరించారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 30, మే 2024



## ఇసుక అక్రమ తవ్వకాలపై
# నిరంతర పర్యవేక్షణ

- నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేయండి
- జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశం
- ఎస్పీ, ఇసుక కమిటీ సభ్యులతో రీచ్‌ల పరిశీలన

**గుంటూరు:**
నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనలకు విరుద్ధంగా జిల్లాలో ఇసుక తవ్వకాలు జరగకుండా మైనింగ్, రెవెన్యూ, పోలీస్, సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ పక డ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం ఆయన ఎస్పీ తుషార్ డూండి, జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్‌జైన్, జిల్లా స్థాయి ఇసుక కమిటీ సభ్యులతో కలిసి తాడేపల్లి, కొల్లిపర మండలాల్లోని ఇసుక రీచ్‌లను తనిఖీ చేశారు. మొదటగా కొల్లిపర మండలం బొమ్మువానిపాలెం 14, 15 ఇసుక రీచ్‌లను పరిశీలించారు. అనంతరం మున్నంగి ఇసుక రీచ్‌ను, తాడేప ల్లి మండలం గుండెమెడ ఇసుక రీచ్‌లను పరిశీలించారు. రీచ్‌ల దగ్గర 24 గంట లు పర్యవేక్షించేందుకు రెండు షిఫ్ట్‌లుగా నియమించిన బృందాలలోని సిబ్బందితో కలెక్టర్ మాట్లాడారు. ఎన్జీటీ నిబంధనలకు విరుద్ధంగా యంత్రాలతో రీచ్‌లలో తవ్వకాలు జరగకుండా చూడాలని సూచించారు. అనుమతులు పొందిన పరిధిలో నే మాన్యువల్‌గా ఇసుక తవ్వకాలు జరిగేలా మైనింగ్ శాఖ అధికారులతో పాటు పోలీస్, రెవెన్యూ, శాండ్ కమిటీలోని ఇతర శాఖల అధికారులు నిరంతరం పర్యవే క్షించాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరిపితే కేసులు నమోదు చేయాలని సూచించారు. అక్రమంగా ఇసుక తవ్వకాలపై వచ్చే ఫిర్యాదు లపై కమిటీ సభ్యులు క్షేత్రస్థాయిలో



తనిఖీ చేసి నిర్దేశించిన ఫార్మాట్‌లో నివేదిక ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఆర్డీవో శ్రీకర్, జిల్లా స్థాయి ఇసుక కమిటీ కన్వీనర్, మైనింగ్ శాఖ డీడీ చంద్రశేఖర్, జిల్లా ఎస్ఈబీ అదనపు సూపరింటెండెంట్ ఎం.వెంకటేశ్వర్లు, డీపీవో శ్రీదేవి, భూగర్భ జలవనరుల శాఖ డిప్యూటీ డెరెక్టర్ వందనం, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు నారాయణ, జిల్లా ఉపర వాణా కమిషనర్ కరీం, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ కళ్యాణ చక్రవర్తి, రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు పాల్గొన్నారు.

# స్కానింగ్ సెంటర్‌లో వికృత చేష్టలు

- న్యూడ్ ఫొటోలు, వీడియోలతో ఆపరేటర్ బెదిరింపు
- సోషల్ మీడియాలో ఫొటోలు వైరల్
- రంగంలోకి అధికారులు...ఘటనపై కలెక్టర్ సీరియస్

**నిజామాబాద్:**
స్కానింగ్‌కు వచ్చే మహిళలు, యువతుల న్యూడ్ ఫొటోలు, వీడియోలు చిత్రీకరిస్తూ బెదిరిస్తున్న ఘటన నిజామాబాద్‌లోని అయ్యప్ప స్కానింగ్ సెంటర్ లో చోటుచేసుకుంది. సెంటర్‌లోని ఆపరేటర్ గత కొంతకాలంగా స్కానింగ్ కోసం వచ్చే యువతులు, మహిళల న్యూడ్ ఫొటోలు, వీడియోలు తీస్తున్నాడు. ఆ తరువా త వాటిని చూపించి బెదిరింపులకు దిగుతున్నాడు. సోషల్ మీడియాలో దీనికి సంబంధించి ఫొటోలు వైరల్ కావడంతో అధికారులు రంగంలోకి దిగారు. ఘటన పై కలెక్టర్ సీరియస్ అయ్యారు. వివరణ ఇవ్వాలని జిల్లా వైద్య అధికారికి ఆదేశాలు జారీ చేశారు. దీనికి సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.



# తిరుపతిని ఏపీ రాజధానిగా ప్రకటించాలి

- సమస్యలకు ఏకైక పరిష్కార మార్గం ఇదే
- ప్రత్యేక హోదా కోసం పార్టీలు కలిసిరావాలి
- ఎంపీలందరూ ఇండియా కూటమిలో చేరాలి
- కాంగ్రెస్ సీనియర్ నేత చింతామోహన్

**దిల్లీ,మహానాడు**
దేశ రాజధానిలో కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతా మోహన్ బుధవారం మీడియాతో మాట్లాడారు. తిరుపతిని ఏపీ రాజధానిగా చేయాలని రాజకీయ పక్షాలను వ్యక్తిగతంగా కోరుతున్నాను. రాష్ట్రం ఎదుర్కొంటు న్న అన్ని సమస్యలకు తిరుపతిని రాజధాని చేయడమే ఏకైక పరిష్కార మార్గమని తెలిపారు. ఈ ప్రతిపాదన నా వ్యక్తిగత అభిప్రాయం. నాకు ఆ విధంగా భావ వ్యక్తీకరణ చేసే స్వేచ్ఛ ఉంది. అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు, మంచి రహదారులు, రాజధాని కావల్సినంత భూమి తిరుపతిలో అందుబాటులో ఉంది. పల్నాడు ప్రాంతం, కోస్తాంధ్ర, రాయలసీమ ప్రజలకు తిరుపతి రాజధానిగా ఆమో దయోగ్యమైంది. ఒంగోలు నుంచి కర్నూలు జిల్లా వరకు 10 జిల్లాల్లో వనరులు లేవు... తినడానికి తిండిలేక అల్లాడిపోతు న్నారు. ఇలాంటి సున్నితమైన క్లిష్ట పరిస్థి తుల్లో అన్ని ప్రజాసమస్యలకు తిరుపతిని రాజధానిగా చేయడమే ఏకైక పరిష్కారం.

### ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు

2014లో ఫిబ్రవరి 25న అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ప్రకటించారు. ఆ తరువాత దీనికి అంగీకరించి అధికారంలోకి వచ్చిన బీజేపీ సున్నా చుట్టింది. రాష్ట్రం ఈరోజు అప్పుల ప్రదేశ్‌గా మారింది. బయ టపడా లంటే ప్రత్యేక హోదా పరిష్కారమార్గం. దాని వల్ల పరిశ్రమలు నెలకొల్పే వారికి పన్నుల మినహాయింపు ఉంటుంది. వస్తువుల ధరలు కూడా తగ్గుతాయి. ఇది ఒక్క



కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం. కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోంది. కూటమిలోకి రావాలని రాష్ట్రానికి చెందిన 25 మంది ఎంపీలను, బీజేపీ మినహా అన్ని రాజకీయ పక్షాలను వేడుకుంటున్నాను. ఇండియా కూటమి లో చేరితే రాష్ట్రం సస్యశ్యామలమవుతుందని తెలిపారు.



# నరసరావుపేటలో పోలీసుల కవాతు

**నరసరావుపేట,మహానాడు**
ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో నరసరావుపేట పట్టణంలో ఐజీ త్రిపాఠి ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ మల్లికా గార్గ్ ఆధ్వర్యంలో పోలీసులు, కేంద్ర బలగాలతో బుధవారం కవాతు నిర్వహిం చారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తూ కౌంటింగ్ సమయంలో ప్రజలు అల్లర్లకు పాల్పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లాలో బాధ్యతలు నిర్వహిస్తున్న ఎస్పీ సురేష్‌బాబు, అడిషనల్ ఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో పాటు కేంద్ర బలగాలు సిబ్బంది పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పడలేదనే
# వైసీపీ కుట్రలు

- 90 శాతం టీడీపీకే పడ్డాయని అక్రమానికి తెరతీశారు
- సంబంధం లేకుండా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు
- సుప్రీంకోర్టు చీవాట్లు పెట్టినా బుద్ధి మారలేదు
- రాష్ట్రానికి పట్టిన వైసీపీ క్యాన్సర్‌కు జూన్ 4న మందు
- టీడీపీ నేత, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు

**మంగళగిరి,మహానాడు**
ఎలక్షన్ కమిషన్ పోస్టల్ బ్యాలెట్ మీద ఇచ్చిన సర్క్యులర్‌పై వైసీపీ నాయకులకు వచ్చిన భాషలో మాట్లాడుతున్నారు...ఏద్కెనా కాగితం ఇచ్చినప్పుడు దానిని ముందు చదవాలి..రాకపోతే ఎవ రితోన్కెనా చదివించుకోవాలి. ఎలక్షన్ కమిషన్ లాంటి వ్యవస్థతో పిచ్చి పిచ్చిగా మాట్లాడటం కరెక్ట్ కాదని ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు వ్యాఖ్యానించారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయం లో బుధవారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఈసీని తాము ఒకటి కోరితే వైసీపీ ఏదేదో ఊహించుకుని మాట్లాడుతుందని మండిపడ్డారు. టీడీపీ వైరస్ ఎలక్షన్ కమిషన్‌కు సోకిందని సజ్జల మాట్లాడటం సమంజసం కాదు. టీడీపీ వైరస్ కాదు...వైసీపీనే క్యాన్సర్.

### స్టాంప్ వేయకపోవడం ఓటరు తప్పుకాదు

పలానా రూల్స్‌లో బ్యాలెట్ పేపర్ మీద ఆర్వో పాస్ మెయిల్, సిగ్నేచర్ లేకపోతే రిజక్ట్ చేసే ప్రొవిజనల్ లేదని మేము ఎలక్షన్ కమిషన్‌ను అడిగాం. జూల్కై 19న ఇచ్చిన సర్క్యులర్ రూల్‌లో ఇది ఉంది. కౌంటింగ్‌లో ఆర్వోలకు తెలియకుండా ఇన్ వాలిడ్ అని పక్కన పెడతారని ముం దుగా చెప్పాం. పోస్టల్ బ్యాలెట్ ఇచ్చినప్పుడు 13(ఏ) ఉంది. గజిటెడ్ ఆఫీసర్ స్టాంప్ వేయకపోవడంతో ఓటర్ తప్పు కాదు అది ప్రభుత్వం బాధ్యత కాబట్టి ఇటువంటి వాటిపై ఎలక్షన్ కమిషన్ క్లారిఫై చేయాలి. అందుకోసం సర్క్యులర్ ఇవ్వాలని అడిగాం. మే 18న ఎలక్షన్ కమిషన్‌ని మళ్లీ కలిసి దీనిపై నిర్ణయం తీసుకోవాలని కోరాం. అందుకు ఎలక్షన్ కమిషన్ సానుకూలంగా స్పందించి ఢిల్లీ అధికారులతో మాట్లాడి మే 25న క్లారిఫై ఇచ్చారు. కేంద్ర ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన సర్క్యులర్‌లో పేరా 3లో పార్ట్ 10లో ఈ అంశం ఉంది.

### ఎన్నికల సంఘం స్పష్టంగా చెప్పింది

పోస్టల్ బ్యాలెట్ మీద ఫాం 13ఏ, బీపై ఓటర్ సంతకం లేకపోయినా, గజిటెడ్ సంతకం లేకపోతే తీసివేయమని చెప్పింది. అయితే ఫాస్ మెయిల్ వేయకపోతే బ్యాలెట్ తీసేయమని ఎక్కడా లేదు. బ్యాలెట్ సీరియల్ నెంబర్‌ను కౌంటర్ ఫైల్స్ తో వెరిఫై చేసుకుని ట్యాలీ అయితే వ్యాలిడ్ బ్యాలెట్‌గా తీసుకోమని ఎలక్షన్ కమిషన్ స్పష్టంగా చెప్పింది. పోస్టల్ బ్యాలెట్ కవర్‌పై ఓటరు సంతకం పెట్టని సమయంలో వాటిని వెరిఫై చేసుకుని పరిగణ లోకి తీసుకోవాలని ఎలక్షన్ కమిషన్ చెప్పింది. డిక్లరేషన్‌పై గజిటెడ్ ఆఫీసర్ స్టాంప్ లేకపోయినా, ఫాస్ మెయిల్ బ్యాలెట్ పేపర్‌పై లేకపోయినా, పోస్టల్ బ్యాలెట్ కవర్‌పై ఓటరు సంతకం లేక పోయినా ఈ మూడు అంశాల్లో బ్యాలెట్‌ను తిరస్కరించ కూడదు. ఎన్నికల కమిషన్‌ను ఒక రూల్ ఫాలో కావాలని కోరాం. అయితే నాయకులు మేము ఇచ్చిన కాగితం చదవకుండా సంబంధం లేని ఫిర్యాదు చేశారు. కోర్టుకు వెళతామని వైసీనీ



అంటోంది. కోర్టులపై వైసీపీకి గౌరవం ఎక్కడుంది. వైసీపీ నాయకులపై 400కి పైగా కేసులు ఉన్నాయి. వాటిని పరిష్కరించుకోండి. పోస్టల్ బ్యాలెట్ అధికారులం దరూ వైసీపీకి వ్యతిరేకంగా ఓట్లు వేశారు. 4.97 లక్షల ఓట్లల్లో 2 శాతం ఇన్ వాలిడ్ ఓట్లను తీసేస్తే మిగిలిన వాటిల్లో 90 శాతం వైసీపీకి వ్యతిరేకంగా పడ్డాయి. దాంతో సాధ్యమైనంత వరకు పోస్టల్ బ్యాలెట్‌ను తగ్గించే కుట్ర పన్నారు.

### కాగితం పంపిస్తాం..చదువుకోండి

రాష్ట్రానికి పట్టిన వైసీపీ క్యాన్సర్‌ని పోగొట్టే మందు జూన్ 4న రాబోతుంది. లేళ్ల అప్పిరెడ్డి, మేరుగ నాగార్జున, పేర్ని నాని, కిషోర్ బాబు, మద్దాళి గిరిధర్, నారాయ ణమూర్తిలకు మేము ఎలక్షన్ కమిషన్‌కు ఇచ్చిన కాగితం పంపిస్తాం...పూర్తిగా చదువుకోండి. ఏదో అల్లరి చేయడానికి మీ బలహీనతలను భయటపెట్టుకోవడానికి ఎలక్షన్ కమిషన్‌కు కాగితం ఇచ్చారు. సుప్రీంకోర్టుతో మొట్టికాయలు వేయించుకు న్నా వైసీపీ నాయకులకు సిగ్గు రాలేదు. మేము ఎలక్షన్ కమిషన్‌కు 750 కాగితాలు ఇస్తే రెండు క్లారిఫికేషన్స్ ఇచ్చారు. అందులో ఒకటి ఆర్వోలకు చెప్పి ఎలక్షన్ ఏజెంట్ల మీద పోలీస్ వెరిఫికేషన్ కావాలని లిస్ట్ ముందే రాజానగరం ఆర్వో ఇచ్చారు. అది రూల్‌లో ఎక్కడా లేదు. రూల్ ప్రకారం మూడురోజులు ముందు మాత్రమే ఆర్వోలకు కౌంటింగ్ ఏజెంట్ల లిస్ట్ ఇవ్వాలని ఉంది. ఇవేమి వైసీపీ నాయకులకు వర్తించవు. అనంతపురంలో 800 మంది కేసులు పెట్టి అండ్ అదర్స్ అన్నారు. అంటే టీడీపీ ఏజెంట్లను అందులో చేర్చే కుట్ర పన్నారు. దానికి ఎలక్షన్ కమిషన్ అడ్డుకట్ట వేసింది. అందుకే వైసీపీ నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడు తున్నారు. వైసీపీ నాయకులు ఏద్కెనా ఫిర్యాదు చేసే ముందు ఆలోచించి కాగితం విడుదల చేయాలని చెబుతున్నామని హితవుపలికారు.

# మాజీ సైనికుడి ఇంటికే రక్షణ కరువు

- స్థల ఆక్రమణను అడ్డుకున్నందుకు దాడి
- మనస్థాపంతో దంపతుల ఆత్మహత్యాయత్నం

**పశ్చిమగోదావరి జిల్లా,మహానాడు:**
దేశానికి సేవచేసిన మాజీ సైనికుడి ఇంటికే రక్షణ కరు వైంది. ఈ వ్యవహారంలో ఓ వర్గం వారికే వత్తాసు పలుకుతూ ప్రభుత్వ ఉద్యోగులు కూడా దారుణంగా వ్యవహరిస్తున్నారు. దాంతో మాజీ సైనిక ఉద్యోగి కుటుంబం ఆత్మహత్యాయత్నం చేసింది. ఈ ఘటన పశ్చిమగోదావరి జిల్లా పెంటపాడు మండలం రావిపాడులో చోటుచేసుకుంది. మాజీ సైనిక ఉద్యోగికి ఇచ్చిన స్థలంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తామంటూ దళిత వర్గాలు ఆ స్థలంలోకి వెళ్లడంతో అడ్డుకు నేందుకు వెళ్లిన మాజీ సైనికుడి భార్య విజయలక్ష్మిపై దాడికి దిగారు. ఇదిలా ఉంటే వీఆర్వో కూడా వారి ఇంటికి నోటీసులు అంటించారు. దాంతో విజయలక్ష్మి దంపతులు మనస్థాపంతో ఆత్మహత్యాయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 30, మే 2024

## వారంలో జాన్వి పెళ్లి...?



శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ వరుస సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. హిందీలో ఈమె నటించిన మిస్టర్ అండ్ మిసెస్ మహి సినిమా విడుదలకు రెడీ అయ్యింది. క్రికెట్ నేపథ్యంలో సాగే ఆ సినిమా పై జాన్వీ కపూర్ చాలా ఆశలు పెట్టుకుంది. సినిమా కోసం చాలా కష్ట పడినట్లు చెప్పుకొచ్చింది. ఆ సినిమా ప్రమోషన్ లో భాగంగా గత రెండు వారాలుగా మీడియాలో తెగ సందడి చేస్తూ జాన్వీ కపూర్ వార్తల్లో నిలుస్తున్న విషయం తెల్సిందే. తాజాగా ఒక చిట్ చాట్ లో జాన్వీ కపూర్ పెళ్లి వార్తల గురించి స్పందించింది. పెళ్లి గురించి అడిగిన ప్రశ్నకు నేను చెప్పిన సమాధానం వక్రీకరించి ఎవరికి వారు ఊహించుకుంటున్నారు. నేను వారం రోజుల్లో పెళ్లి చేసుకోబోతున్నట్లు ప్రచారం చేస్తున్నారు. వారం రోజుల్లో కొందరు మీడియా వారు, సోషల్ మీడియాలో ఉన్న వారు నా పెళ్లి చేస్తారేమో అంటూ అసహనం వ్యక్తం చేసింది. నాకు తెలియకుండానే నా పెళ్లి పై పెద్ద ఎత్తున వార్తలు రావడం ఆశ్చర్యంగా ఉందని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం తన దృష్టి మొత్తం కూడా సినిమాలపై ఉంది, ఎలాంటి ఆలోచన లేకుండా వరుసగా సినిమాలు చేస్తూ వెళుతున్నాను. కనుక పెళ్లి ఇప్పట్లో లేదు అన్నట్లుగానే జాన్వీ కపూర్ క్లారిటీ ఇచ్చింది. దాంతో వారం రోజుల్లో పెళ్లి అనేది కేవలం పుకార్లు మాత్రమే, సోషల్ మీడియా సృష్టి మాత్రమే అని తేలిపోయింది. ప్రస్తుతం జాన్వీ కపూర్ తెలుగు లో ఎన్టీఆర్ కు జోడీగా దేవర సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. రెండు పార్ట్ లుగా విడుదల అవ్వబోతున్న దేవర సినిమా లో జాన్వీ కపూర్ పల్లెటూరి అమ్మాయి గా కనిపించబోతుంది.

## అన్ని వర్గాల ఆడియెన్స్ ఎంటర్ టైన్ అవుతారు

### -ఆనంద్ దేవరకొండ



ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ "గం..గం..గణేశా". ఆనంద్ సరసన ప్రగతి శ్రీవాస్తవ, నయన్ సారిక హీరోయిన్స్ గా కనిపించనున్నారు. ఈ సినిమాను హై-లైఫ్ ఎంటర్ టైన్ మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్ శెట్టి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. "గం..గం..గణేశా" ఈ నెల 31న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. తాజా ఇంటర్వ్యూలో సినిమా హైలైట్స్ తెలిపారు హీరో ఆనంద్ దేవరకొండ మిడిల్ క్లాస్ మెలోడీస్ తర్వాత లాక్ డౌన్ పడింది. ఆ లాక్ డౌన్ ఎన్ని రోజులు ఉంటుందో తెలియదు. అసలు అది పూర్తిగా వెళ్లిపోతుందో లేదో కూడా అర్థం కాలేదు. అలాంటి టైమ్ లో నా నెక్ట్ మూవీ ఎలా ప్లాన్ చేసుకోవాలి అనే ఆలోచన మొదలైంది. బేబి కథతో పాటు "గం..గం..గణేశా" స్క్రిప్ట్ కూడా నా దగ్గరకు వచ్చింది. దర్శకుడు ఉదయ్ శెట్టి పంపిన స్క్రిప్ట్ సినాప్సిస్ లో అత్యాశ, భయం, కుట్ర అనే మూడు పదాలు నన్ను అట్రాక్ట్ చేశాయి. ఈ లైన్ ఎగ్జైట్ చేసింది. యూనిక్ గా అనిపించింది. ఎందుకంటే నాకు స్వామి రారా వంటి క్రైమ్ కామెడీస్ చూడటం2ఇష్టం. ఆ సినిమా చూసినప్పుడు మన తెలుగులో ఇలాంటివి ఇంకా మరికొన్ని సినిమాలు చేయొచ్చు కదా అనిపించేది.

"గం..గం..గణేశా" ఒప్పుకున్న తర్వాత షూటింగ్ డిలే అయ్యింది. నేను బేబి మూవీ కోసం ఆ క్యారెక్టర్ మేకోవర్ లో ఉండిపోయాను. అందులో నుంచి బయటకు వచ్చేందుకు కొన్ని నెలల టైమ్ పట్టింది. కోవిడ్ సెకండ్ వేవ్, ఫిల్మ్ యూనియన్ స్ట్రైక్స్ జరగడం..ఇలాంటి వాటి వల్ల డిలేస్ అవుతూ వచ్చాయి. సెకండాఫ్ లో వినాయకుడి మండపం నేపథ్యంలో సీన్స్ ఉంటాయి. వాటికోసం ఒక సెట్ వేశాం. భారీ వర్షాలకు ఆ సెట్ పడిపోయింది. మళ్లీ ఆ సెట్ ను పునర్నిర్మించి షూటింగ్ చేశాం. దానికి కొంత టైమ్ పట్టింది. ప్రతి ఇంటర్వ్యూలో మీరు హీరో సెంట్రిక్ మూవీస్ ఎందుకు చేయరు అని అడుగుతుంటారు. ఎందుకు చేయకూడదు అని నాకూ అనిపించింది. "గం..గం..గణేశా" కథతో ఆ ప్రయత్నం చేయొచ్చనే నమ్మకం కలిగింది. నేను గతంలో కనిపించినట్లు ఇందులో పక్కింటి కుర్రాడిలా కనిపించను. ఎనర్జిటిక్‌గా ఉంటా, కామెడీ చేస్తా, ఏడవాలనిపిస్తే ఏడుస్తా...హైపర్‌గా ఉంటాను. తనను తాను హీరో అనుకుంటాడు గానీ హీరోలా ప్రవర్తించడు. నేను పెట్టుకున్న నమ్మకానికి తగినట్లు మా డైరెక్టర్ ఉదయ్ కథను అందరికీ నచ్చేలా స్క్రీన్ ప్లేతో తెరకెక్కించాడు. కథలో ఒక పదిహేను కీలకమైన పాత్రలు ఉంటాయి. ఇంతమందితో పర్ ఫార్మ్ చేయించుకోవడంలో ఒక డెబ్యూ డైరెక్టర్ గా ఉదయ్ సక్సెస్ అయ్యాడు. అతనికి మరో రెండు మూడు సినిమా ఆఫర్స్ కూడా వస్తున్నాయి. నేను "గం..గం..గణేశా" పట్ల హ్యాపీగా, కాన్ఫిడెంట్‌గా ఉన్నాను. ఇటీవల ఫ్యామిలీ, యూత్ ఆడియెన్స్ కోసం "గం..గం.. గణేశా" స్పెషల్ షోస్ వేశాం. వాళ్లు సినిమా చూస్తున్నంత సేపు ఎంటర్ టైన్ అవుతూ ఎంజాయ్ చేశారు. వాళ్ల రెస్పాన్స్ చూసి మాకు మరింత కాన్ఫిడెన్స్ వచ్చింది.

## యేవమ్ నుంచి ర్యాప్ సాంగ్


రొటీన్ భిన్నంగా, కొత్త కంటెంట్‌తో చేసిన సినిమాలకు తెలుగు ప్రేక్షకుల ఆదరణ ఎప్పుడూ వుంటుంది. డిఫరెంట్ అండ్ న్యూ కంటెంట్‌తో రాబోతున్న మా సినిమాపై అందుకే పూర్తి విశ్వాసంతో వున్నాం అంటున్నారు దర్శకుడు ప్రకాష్ దంతులూరి . ఆయన దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'యేవమ్' చాందిని చైదరి, వశిష్ట సింహా, భరత్‌రాజ్,ఆషు రెడ్డి ముఖ్యతారలుగా



రూపొందుతున్న ఈ చిత్రానికి నవదీప్, పవన్ గోపరాజు నిర్మాతలు. ఇప్పటి వరకు ఈ చిత్రానికి సంబంధించి విడుదల చేసిన ప్రతి ప్రచార చిత్రానికి మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఏది మంచి..ఏది కాదు అనే ర్యాప్ సాంగ్‌ను ప్రముఖ దర్శకుడు, నటుడు తరుణ్‌భాస్కర్ విడుదల చేశారు. దర్శకుడు మాట్లాడుతూ మహిళ సాధికారికతను చాటి చెప్పే నేపథ్యంలో ఈ సినిమా వుంటుంది. చిత్రంలోని ప్రతి పాత్ర ఎంతో మినింగ్‌ఫుల్‌గా, కొత్తగా వుంటుంది. ఈ చిత్రంలో ప్రతి పాత్రకు ఒక మార్క్ వుంటుంది. కొత్త కంటెంట్‌తో పాటు ఎంతో డిఫరెంట్ నేరేషన్‌తో ఈ సినిమా వుంటుంది. తప్పకుండా చిత్రం అందరికి నచ్చుతుందనే నమ్మకం వుంది' అన్నారు. చాందిని చౌదరి, వశిష్ట సింహా, జైభారత్, ఆషురెడ్డి, గోపరాజు రమణ, దేవిప్రసాద్, కల్పిత తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్క్ష్మ ఎస్‌వీ విశ్వేశ్వర్, సంగీతం కీర్తన శేషు, నీలేష్ మందలపు అందిస్తున్నారు. సుజనా అడుసుమిల్లి ఎడిటర్‌గా, రాజు పెన్మెత్స ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

## భారతీయుడు 2 చెంగల్వ మెలోడీ

యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం ' భారతీయుడు 2'. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జూలై 12న ఈ చిత్రం గ్రాండ్



లెవల్లో రిలీజ్ అవుతుంది. జూన్ 1న చెన్నైలో సినీ ప్రముఖులు సమక్షంలో ఆడియో వేడుకను ఘనంగా నిర్వహించటానికి సన్నాహాలు చేస్తున్నారు. 1996లో కమల్ మాసన్, శంకర్ కాంబినేషన్ విడుదలై బాక్సాఫీస్ దగ్గర సరికొత్త రికార్డులను క్రియేట్ చేసిన 'భారతీయుడు' చిత్రానికి సీక్వెల్‌గా ' భారతీయుడు 2' రూపొందుతోంది. అభిమానులు, సినీ ప్రేక్షకులు ఎంతో ఆతృతతో ఎదురు చూస్తోన్న ఈ మూవీ ప్రమోషన్స్‌లో వేగం పుంజుకున్నాయి. అందులో భాగంగా ఇప్పటికే విడుదల చేసిన ఇండియన్ 2 ఇంట్రో వీడియోతో పాటు రీసెంట్‌గా రిలీజ్ చేసిన 'శౌర..' అనే పాటలకు సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలో బుధవారం మేకర్స్ 'చెంగల్వ చేయందేనా..' అనే పాటను మేకర్స్ విడుదల చేశారు. అనిరుద్ రవిచందర్ సంగీత సారథ్యంలో రామజోగయ్యశాస్త్రి రాసిన ఈ పాటను అబ్బి, శ్రుతికా సముద్రాల పాడారు. కమల్ హాసన్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న ఈ చిత్రంలో సిద్ధార్థ్, కాజల్ అగర్వాల్, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్, ఎస్.జె.సూర్య, బాబీ సింహ తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రవివర్మన్ సినిమాటోగ్రఫీ అందిస్తోన్న ఈ చిత్రానికి అనిరుద్ రవిచంద్రన్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఎ.శ్రీకర ప్రసాద్ ఎడిటర్, ప్రొడక్షన్ డిజైనర్‌గా టి.ముత్తురాజ్ గా వర్క్ చేస్తున్నారు. బి.జయమోహన్, కబిలన్ వైరముత్తు, లక్ష్మీ శరవణకుమార్‌లతో కలిసి డైరెక్టర్ శంకర్ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. లైకా ప్రొడక్షన్స్, రెడ్ జైంట్ మూవీస్ ఈ భారీ చిత్రాన్ని రూపొందిస్తున్నాయి.

'భారతీయుడు 2' మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్మెంట్స్ ఎల్ఎల్‌పి, సీడెడ్ హక్కులను శ్రీలక్ష్మి మూవీస్ సంస్థలు దక్కించుకున్నాయి. సోనీ మ్యూజిక్ ద్వారా 'భారతీయుడు 2' పాటలు మార్కెట్లోకి విడుదలవుతున్నాయి.

## 'దచ్చన్న దారిలో త్యాగాల పాట' ఆవిష్కరణ

నేర్నాల క్రియేషన్స్ బ్యానర్‌లో తెలంగాణను సాధించుకుని పదేళ్లు కావొస్తున్న సందర్భంగా దచ్చన్న దారిలో త్యాగాల పాటల చిత్రీకరణ చేశారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలిచ్చిన అమరవీరుల త్యాగాలను స్మరించుకునేలా ఈ పాటను చిత్రీకరించారు. ఈ పాటకు కాన్సెప్ట్, రచన, గానం, దర్శకత్వం నేర్నాల కిషోర్ వహించారు.ఈ పాటలో 200 మందికి పైగా కళాకారులు నటించారు.ఈ పాట చిత్రీకరణ కరీంనగర్ జిల్లాలోని ప్రసిద్ధ కొత్తగట్టు, మొలంగూర్ గుట్టలపై చేశారు.

తెలంగాణ స్వరాష్ట్రం కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరుల ఆశయాలను కళ్ళకు కట్టినట్లు చూపించారు. ఈ పాట ప్రత్యేక పాత్రలో ప్రజా యుద్ధనౌక గద్దర్ వేషధారణలో ఏ.డీ.ఎం.ఎస్ శివాజీ ఆకట్టుకున్నారు. ఈ పాటను తెలంగాణ అమరుల కుటుంబాలకు అంకితం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ పాటను ప్రతీ ఒక్కరూ ఆదరించాలని నేర్నాల కిషోర్ కోరారు. ఈ పాటను తెలంగాణ అమరుల కుటుంబాల చేతుల మీదుగా రిలీజ్ చేయించారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా ఎమ్ఎల్‌సి మహేష్ కుమార్ గౌడ్, ప్రొఫెసర్లు హర గోపాల్, కోదండరాం, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, హైకోర్టు అడ్వకేట్ గోపాల్ శర్మ, సినీ దర్శకులు ఎన్ శంకర్, హీరో సంజోష్, ప్రజా నాట్య మండలి విమలక్క, విమల గద్దర్ (వెన్నెల) పాల్గొన్నారు. ఈ పాటకు కోరియోగ్రఫీ, డి.ఓ.పి శాంతిరాజ్ చేశారు.




## కొత్తదనమున్న చిత్రాలను ప్రేక్షకులు ఖచ్చితంగా ఆదరిస్తారు

### - నందమూరి బాలకృష్ణ

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటించిన చిత్రం "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి". శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. వెంకట్ ఉప్పుటూరి, గోపీచంద్ ఇన్నుమూరి సహ నిర్మాతలు. కృష్ణ చైతన్య దర్శకత్వం వహించిన ఈ సినిమాలో నేహా శెట్టి, అంజలి కథానాయికలుగా నటించారు. ప్రముఖ స్వరకర్త యువన్ శంకర్ రాజా సంగీతం అందించారు. ఇప్పటికే విడుదలైన పాటలకు, ప్రచార చిత్రాలకు విశేష స్పందన లభించింది. భారీ అంచనాలతో మే 31వ తేదీన "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో మే 28వ తేదీన సాయంత్రం హైదరాబాద్ లోని ఎన్ కన్వెన్షన్ లో ప్రీ రిలీజ్ వేడుకను వైభవంగా నిర్వహించారు. మే 28న యుగపురుషుడు నందమూరి తారక రామారావు గారి జయంతి. గతేడాది ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" ఫస్ట్ లుక్ విడుదల చేసిన నిర్మాతలు, ఈ ఏడాది ఎన్టీఆర్ 101వ జయంతికి ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించడం విశేషం. ఇక ఈ కార్యక్రమానికి 'గాడ్ ఆఫ్ మాసెస్' నందమూరి బాలకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేయడం మరో విశేషం. ఈ కార్యక్రమంలో "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" నుంచి "గిరి గిరి" అనే మాస్ సాంగ్ ను బాలకృష్ణ చేతుల మీదుగా విడుదల చేశారు. 'గాడ్ ఆఫ్ మాసెస్' నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ.. "అందరికీ నమస్కారం. ముందుగా నాకు జన్మనిచ్చి, నన్ను మీ అందరి గుండెల్లో ఆయన ప్రతిరూపంగా నిలిపినందుకు, దైవాంశ సంభూతుడు, విశ్వానికే నటవిశ్వరూపం ఎలా ఉంటుందో చూపించిన కారణజన్ముడు, నా తండ్రి, నా గురువు, నా దైవం, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, నటరత్న, కళాప్రపూర్ణ శ్రీ నందమూరి తారక రామారావు గారికి, ఆయన 101వ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తున్నాను. ఎన్ని సినిమాలు చేసినా కూడా ఇప్పటికీ ఒక సినిమాలో డైలాగ్ చెప్పాలంటే టెన్షన్ పడతాను. అదే కాపాడుతుంది అనుకుంటా. సినిమా అంటే అంత పాషన్. ఈ 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' నిర్మాతలు నాగవంశీ గారికి, సాయి సౌజన్య గారికి ఆల్ ది బెస్ట్. నాన్నగారి 101వ జయంతి సందర్భంగా ఈ సినిమా వేడుక జరగడం సంతోషంగా ఉంది. మనకి సంక్రాంతి, ఉగాది ఎలాగో.. ప్రతి సంవత్సరం మే 28న కులాలకు, మతాలకు అతీతంగా అందరూ జరుపునే పండుగ రామారావు గారి జయంతి. అలాంటి రోజున ఈ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను. ముందుగా మా సోదరుడు విశ్వక్ సేన్ గురించి చెప్పాలి. ఒక తల్లి కడుపున పుట్టకపోయినా.. బయట చూస్తే



ఎవరైనా మమ్మల్ని కవలలే అంటారు. సినీ పరిశ్రమలో కొంతమందితోనే నేను చాలా సన్నిహితంగా ఉంటాను. విశ్వక్ కి సినిమా అంటే పాషన్. విశ్వక్ సినీ ప్రయాణాన్ని మొదటి నుంచి చూస్తున్నాను. తను కూడా నాలాగే సినిమా సినిమాకి, పాత్ర పాత్రకి కొత్తదనం చూపించాలని ప్రయత్నిస్తూ ఉంటాడు. అలాగే ఉడుకు రక్తం, నాలాగే దూకుడుతనం కూడా ఉంది. 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' అనే టైటిల్ విభిన్నంగా ఉంది. టైటిల్ తోనే సినిమా పట్ల ఆసక్తి కలుగుతోంది. ట్రైలర్ చాలా బాగుంది. గోదావరి అందాలతో పాటు, మంచి ఎమోషనల్‌గా ఉంది.

మంచి కిక్కిచ్చే సినిమాలా ఉంది. నిర్మాత నాగవంశీ, సోదరుడు విశ్వక్ సేన్ కలయికలో వస్తున్న ఈ సినిమా ఖచ్చితంగా బాగుంటుంది. అంజలితో కలిసి 'డిక్టేటర్' సినిమా చేశాను. మంచి మనిషి. అలాగే నేహా శెట్టి కూడా డీజే టిల్లు తో ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకుంది. విశ్వక్ సేన్‌ని అతని తల్లిదండ్రులు ఎంతో ప్రోత్సహిస్తున్నారు. అలాగే నా తనయుడు మోక్షజ్ఞ కూడా సినీ రంగంలోకి వస్తాడు. వాడికి ఈ తరం హీరోలు విశ్వక్ సేన్, సిద్ధు జొన్నలగడ్డ, అడివి శేష్ వంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని చెబుతుంటాను. చిత్ర బృందం అందరికీ ఆల్ ది బెస్ట్." అన్నారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144